
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 82 హైదరాబాద్ మంగళవారం 14 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04








## నాంపల్లిలో ఘోర అగ్ని ప్రమాదం

### తొమ్మిది మంది మృతి

హైదరాబాద్‌లోని నాంపల్లిలో సోమవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. బజార్‌ఘాట్‌లోని కెమికల్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపులోకి

మిగతా 2లో..



## కాంగ్రెస్ నేతల అహంకారానికి

# హద్దులేదు

### బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు



- మూడు గంటల కరెంటుతో ఒక ఎకరా సాగుకైనా సరిపోతుందా
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తామంటున్నారు
- ఓటర్లు జాగ్రత్తగా ఉండాలి పరిణితితో నిర్ణయం తీసుకోండి
- అశ్వారావుపేట, నర్సంపేట, బూర్గంపాడు ఆశీర్వాధ సభలో సీఎం కేసీఆర్

నర్సంపేట, తెలంగాణ వీణ : కాంగ్రెస్ నేతలు అహంకార పూరితంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కనీస బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పచ్చగా ఉన్న రాష్ట్రాన్ని తిరిగి కష్టాల్లోని నెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. దీని కోసం పచ్చి అబద్ధాలు, అబంధాలు, అలవికాని వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఎంత పోరాటం చేశామో ప్రజలకు తెలుసున్నారు. ఎన్ని ఇబ్బందులు పడ్డమో మీ కండ్ల ముందున్న చరిత్ర అని వ్యాఖ్యానించారు. మరణం అంచు వరకు వెళ్లి సాధించుకున్న రాష్ట్రాన్నిఅకుంట దీక్షతో

మిగతా 2లో..





## ఇందిరమ్మ

# రాజ్యం రావాలి

### కేసీఆర్ మతి తప్పి మాట్లాడుతుండో మందేసి మాట్లాడుతుండో

- కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రజలను నిండా ముంచారు
- ఏమీ చేయని.. ఏమీ తేలేని బీఆరెస్ సిగ్గులేకుండా ఓట్లు అడుగుతోంది
- నన్ను అడ్డు తొలగించుకోవాలని కుట్ర చేస్తున్నారు.
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

8లో..

## బీజేపీకి అసదుద్దీన్ మద్దతు

### దమ్ముంటే చర్చకు సిద్ధమా ?

### అసదుద్దీన్ కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సవాల్

హైదరాబాద్, తెలంగాణ వీణ : ముస్లింలను ఇబ్బంది పెడుతున్న బీజేపీకి అసదుద్దీన్ మద్దతుగా ఉంటున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఒవైసీ శర్వాణి కింద ఖాకీ నిక్కరు ఉందని అర్థమైందని ఆయన ఎద్దేవా చేశారు. సోమవారం గాంధీభవన్ లో

మిగతా 2లో..




## ముచ్చటగా మూడోసారి తెలంగాణలో గులాబీ జెండా ఎగరనుంది

- రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ స్వీయ రాజకీయ అస్థిత్వానికి ఆత్మలాంటింది
- ప్రగతి భవన్ క్యాంప్ ఆఫీసులో ` కాంగ్రెస్ చేసిందేంది' అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

8లో..






## బీజేపీ, బీఆర్ఎస్ లగ్గం పిలుపు

### కాంగ్రెస్ వినూత్న ప్రచారం

8లో..

## ఎస్సీ వర్గీకరణ

# 30 ఏళ్ళ పోరాటం

### వర్గీకరణను నిర్లక్ష్యం చేసిన మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే వర్గీకరణ కమిటీ నివేదికను కోల్డు స్టోరేజీలో పెట్టిన కాంగ్రెస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబద్, తెలంగాణ వీణ : ఎస్సీ వర్గీకరణ కోసం ముప్పై ఏళ్ళగా శాంతియుత పోరాటం సాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అన్ని పార్టీలు కంటితుడుపు చర్యగా వ్యవహరించాయని, ఏ ప్రధానమంత్రి కూడా సీరియస్ గా చర్చించలేదని ఆయన ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణపై అనేక కమిటీలు వేశారని, అనుకూలమని చెప్పి, ఆ తర్వాత ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఎస్సీ వర్గీకరణకు అలస్యంలో మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే అని ఆయన దుయ్యబట్టారు. యూపీఏ ప్రభుత్వం తుషార్ మెహాతా కమిటీ వేసి వదిలేసిందని అన్నారు. కనీసం ఆనాటి ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్

మిగతా 2లో..





## 17న రాష్ట్రానికి రాహుల్ రాక

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈనెల 17న రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఆరోజునాడు పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో నిర్వహించనున్న బహిరంగ సభల్లో రాహుల్ పాల్గొని ప్రసంగిస్తారు. రాహుల్ గాంధీ రాష్ట్రంలో వివిధ తేదీలలో ఆరు రోజులు పాటు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని, ఒకట్రెండు రోజుల్లో ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే పర్యటనల తేదీలు కూడా ఖరారు అవుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి.

# బీజేపీకి అసదుద్దీన్ మద్దతు

మొదటిపేజీ తరువాయి..

మీడియాతో కాంగ్రెస్ అభ్యర్థులు అజారుద్దీన్, రోహిన్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో కలిసి రేవంత్ రెడ్డి మాట్లాడారు.. ముస్లిం హక్కుల కోసం కొట్లాడాలని అసదుద్దీన్ తండ్రి ఆయనను బారిష్టర్ చదివించారని చెప్పారు. అయితే ముస్లింలను ఇబ్బందులు పెడుతున్న బీజేపీకి మద్దతుగా అసదుద్దీన్ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కర్నాటక ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ, అమిత్ షా సన్నిహితులకు తన ఇంట్లో పార్టీని ఎంపీ అసదుద్దీన్ ఇచ్చారని ఆయన విమర్శించారు. పార్టీ ఇవ్వలేదని దైవం ముందు ప్రమాణం చేయడానికి అసదుద్దీన్ సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. మక్కా మసీదులో ప్రమాణం చేయడానికి ఓవైసీ సిద్ధంగా ఉండాలన్నారు. శుక్రవారం తాను మక్కా మసీదుకు వస్తానని, ఖురాన్ పట్టుకుని ప్రమాణం చేయడానిక ఓవైసీ సిద్ధంగా ఉంటారా అని ఆయన ప్రశ్నించారు. సిఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీలను కాపాడేందుకు ఎంపీ అసదుద్దీన్ ఎన్నైనా అబద్ధాలు ఆడతారని ఆయన విమర్శించారు.

# ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల పోరాటం



దటిపేజీ తరువాయి..

కుడా కమిటీ నివేదికను చదవలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ నివేదికను కాంగ్రెస్ పార్టీ కోల్డు స్టోరేజ్ లో పెట్టిందన్నారు. సోమవారం హైదరాబాద్ లోని కత్రియా హోటల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ మీడియా పాయింట్ లో కిషన్ రెడ్డి మాట్లాడారు.. ఎస్సీ వర్గీకరణ అంశంలో బీజేపీ చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని చెప్పారు. ఈ అంశంపై జూలై నెలలో ప్రధాని మోడీతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ చర్చించారని ఆయన తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రధాని మోడీ హామీ ఇచ్చారన్నారు. ఆగస్టు నెలలో ఎమ్మార్పీఎస్ నాయకులను కేంద్రమంత్రి అమిత్ షా ఢిల్లీకి పిలిపించి మాట్లాడారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై గతంలో సుప్రీంకోర్టులో రెండు రకాల తీర్పులను ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఐదుగురు సభ్యుల ధర్మాసనం పరస్పర విరుద్ధ తీర్పులు ఇచ్చాయని అన్నారు. ఒక ధర్మాసనం వర్గీకరణ జరగాలని, మరొక ధర్మాసనం వద్దని తీర్పు ఇచ్చిందని తెలిపారు. చివరకు సుప్రీం కోర్టు సీజే ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ తలచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్, రామ జన్మభూమి, మహిళా బిల్లు ఇలా ఏదైనా ప్రధాని నరేంద్ర మోడీకి సాధ్యమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# నాంపల్లిలో ఘోర అగ్ని ప్రమాదం





మొదటిపేజీ తరువాయి..

తీసుకువచ్చారు. వివరాల ప్రకారం.. కెమికల్ గోదాంలో మంటలు చెలరేగి.. నాలుగు అంతస్తులకు వ్యాపించాయి. మంటలు ఒక్కసారిగా చుట్టుముట్టడంతో అందులో పనిచేస్తున్న కార్మికులు చిక్కుపోయారు. మంటల్లో చిక్కుకున్న 21 మందిని రెస్క్యూ సిబ్బంది కాపాడారు. ఇప్పటివరకు 9 మంది ప్రాణాలు కోల్పోగా.. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం మంటలు అదపులోకి రాగా.. అపార్ట్మెంట్‌లో దట్టమైన పొగ అలముకుంది.అగ్నిప్రమాద ఘటనపై డీసీపీ వెంకటేశ్వర్లు స్పందించారు. అపార్ట్మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉందని.. అక్కడ కారు రిపేర్ చేస్తుండగా మంటలు చెలరేగినట్లు వెల్లడించారు. ఉదయం 9:30 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగిందని.. కింది ఫ్లోర్ నుంచి అపార్ట్మెంట్‌పైకి మంటలు వ్యాపించాయని తెలిపారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న డీజిల్, కెమికల్ డ్రమ్ములు పేలడంతో మంటలు భారీ వ్యాపించాయన్నారు. మూడు, నాలుగు అపార్ట్మెంట్స్‌లో కొన్ని కుటుంబాలు అద్దెకు ఉన్నాయని.. పొగతో ఊపిరి ఆడకపోవంతో కొందరు చనిపోయారని చెప్పారు. నాంపల్లి అగ్ని ప్రమాదం పై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్యాతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. తక్షణమే పటిష్టమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని.. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

### నాంపల్లి అగ్ని ప్రమాదం పై సీఎం కేసీఆర్ దిగ్భాంతి

నాంపల్లి బజార్ ఘాట్ లో జరిగిన అగ్ని ప్రమాదం పై ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. తక్షణమే పటిష్టమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం కేసీఆర్ గారు ఆదేశించారు. తీవ్రంగా గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### అగ్ని ప్రమాదంపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

హైదరాబాద్ నాంపల్లి బజార్ ఘాట్‌లో సోమవారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ అగ్ని ప్రమాదాలకు నిలయంగా మారిపోయిందన్నారు. వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఒక అపార్ట్‌మెంటులో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. అపార్ట్‌మెంటు సెల్లార్‌లో కారు మరమ్మతులు ఏంటని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ ఏరియాలో కెమికల్ డ్రమ్ములు ఎలా నిలువ చేశారని ప్రశ్నించారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతులకు ప్రగాఢ సంతాపం. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రేవంత్ కోరారు.

### అగ్ని ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

నాంపల్లి అగ్ని ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘోర అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది మృత్యువాత పడ్డారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో బాధితులను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జనసేనాని విజ్ఞప్తి చేశారు. గాయాలపాలైన వారికి, అస్వస్థతకు గురైనవారికి మెరుగైన చికిత్సను అందించాలని సూచించారు. భవనాలలో రసాయనాలు, ఇంధనాలు నిల్వ చేయడం వల్ల ఈ ఘోరం చోటు చేసుకుందని ప్రాథమిక సమాచారం ఉందని, నివాస ప్రాంతాల్లో ప్రమాదానికి ఆస్కారం ఇచ్చే వాటిని నిల్వ చేయకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు.



### అగ్నిప్రమాదంపై గవర్నర్ తమిళిసై,

నాంపల్లి అగ్ని ప్రమాదంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని సీఎస్‌కు గవర్నర్ తమిళిసై సూచించారు. ఈ ప్రమాద ఘటనకు గల కారణాలు, తీసుకున్న చర్యలపై రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నాంపల్లిలోని బజార్‌ఘాట్‌లోని ఓ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగి, నాలుగు అంతస్తులకు వ్యాపించాయి. ఈ ఘటనలో నాలుగు రోజుల పసికందు, ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు.




# కాంగ్రెస్ నేతల అహంకారానికి హద్దులేవు






మొదటిపేజీ తరువాయి..

ముందుకు తెసుకెళ్లామన్నారు. కానీ ఎన్నికలు రాగానే ప్రజలను మాయ చేయడానికి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా ప్రకటనలు చేస్తున్నారన్నారు. వీటికి నమ్మి మనం మోసపోతే...మళ్లీ తెలంగాణ గోస పడడం ఖాయమని కేసీఆర్ హెచ్చరించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల కరెంటు చాలని చెబుతున్నాడన్నారు. వారు చెప్పే కరెంట్‌తో ఒక్క ఎకరానికైనా నీరు పారుతుందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఆయన అహంకారం ఏంటో అర్థం కావట్లేదన్నారు. మీకు 24 గంటల కరెంట్ కావాలా? 3 గంటల కరెంట్ కావాలా? తేల్చుకోవాలన్నారు. అధికారం ఇస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని పదే పదే చెబుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అశ్వారావుపేట, నర్సంపేట, బూర్గంపాడులు జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న కేసీఆర్.... కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.అధికారం కోసం కాంగ్రెస్ నేతలు పూర్తి బాధ్యతారహిత్యంగా మాట్లాడుతున్నారన్నారు. ఆ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్త తదితరులంతా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్నారన్నారు. వాళ్లు వచ్చేది లేదు సచ్చేది లేదన్నారు. గత ప్రభుత్వంలో రూపాయి సాంక్షన్ కావాలంటే ఎన్ని ఆఫీసులు తిరిగేది ? ఎంతమంది పైరవీకారులు ఉండేదో గుర్తు చేసుకువాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత అలాంటి పరిస్థితులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. ధరణి పుణ్యమాని హైదరాబాద్‌లో డబ్బులు వేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల సెల్‌ఫోన్లు టింగుటింగుమని మోగుతున్నాయన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు కూడా ఖాతాల్లో జమవుతున్నాయన్నారు. రైతులపట్ల సానుభూతి లేని పార్టీ ధరణిని తీసివేస్తమని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ధరణిని తీసేస్తే..... రైతుబంధు ఎలా వస్తుంది? అని కేసీఆర్ ప్రశ్నించారు. దీనిపై దమ్ముంటే వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### ఉద్యమాన్ని అణిచివేసిందే కాంగ్రెస్

తెలంగాణను, తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిందే కాంగ్రెస్ అని కేసీఆర్ మండిపడ్డారు. ఎప్పుడో 2004లో ఇవ్వాల్సిన ప్రత్యేక తెలంగాణను పదేళ్లు ఆలస్యం చేసి 2014లో ఇచ్చారన్నారు. తెలంగాణ ఏర్పాటు ముందు వరకూ రాష్ట్రంలోని చాలా జిల్లాల నుంచి ప్రజలు వలస వెళ్లేవారని చెప్పారు. కానీ ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచే మన రాష్ట్రానికి వలస వస్తున్నారన్నారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. అందుకే ఎన్నికలు రాగానే ఆగం ఆగం కావొద్దన్నారు. తమ నియోజకవర్గంలో ఉన్న అభ్యర్థి గుణగణాలు కూడా ప్రజలు పరిశీలించాలని, ఆయన ఉన్న పార్టీ విధానాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మంచి చెడుల గురించి ఆలోచించాలన్నారు. ఎన్నికల్లో నేతల కన్నా ప్రజలు గెలవడమే ముఖ్యమని అన్నారు. పార్టీ వెనుక ఉన్న చరిత్ర కూడా చూడాలని ప్రజలకు హితవు పలికారు. మనదేశంలో ప్రజాస్వామ్య పరిణతి పూర్తిస్థాయిలో రాలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకు సాగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మొత్తం ఖమ్మం జిల్లా పచ్చగా అవుతుందన్నాహరు. గతంలో రైతులను ఆదుకోవాలని ఏ ప్రభుత్వం అనుకోలేదన్నారు. కనీసం వారికి అవసరమైన విద్యుత్ కూడా సరిగ్గా ఇవ్వలేదని గుర్తు చేశారు. చివరకు ప్రధాని నరేంద్రమోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా అక్కడి బీజేపీ ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదని అన్నారు

### మన రోడ్లను...పక్క రాష్ట్రం రోడ్లను చూడాలి

'రోడ్ల విషయం చెబితే పక్క రాష్ట్రం (ఏపీ) వాళ్లను విమర్శించామని అంటున్నారన్నారు. మన రాష్ట్రం పక్కనే ఏపీ ఉన్నది కాబట్టి మన రోడ్లు ఎట్లున్నయో.. వాటిని చూస్తే మీకు అర్థమవుతున్నదన్నారు. మనం ఎంత బాగా చేసుకుంటున్నమనేది ఆలోచించాలన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు చేశామన్నారు. అశ్వారావుపేటలో డిగ్రీ కాలేజీ, వంద పడకల ఆసుపత్రి పెట్టుకున్నామన్నారు. అలాగే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పైగా ఇక్కడ ఉద్యానవన పంటలు ఎక్కువ ఉండే ప్రాంతమన్నారు. ఇక్కడ కరెంటు చాలా ముఖ్యమన్నారు. గోదావరి పరీవాహక ప్రాంతం కాబట్టి గ్రౌండ్ వాటర్ ఉంటుందన్నారు. కానీ, కరెంటు లేకపోతే ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంటందన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే 24 గంటల కరెంటు కొనసాగించే బాధ్యత నాదేనని అన్నారు. రైతులు చల్లగా ఉండాలని, వ్యవసాయ స్థిరీకరణ జరుగాలని రైతుబంధు పథకం తెచ్చాం. సాగునీటి పన్నులు లేకుండా చేశాం. రుణమాఫీ చేశామన్నారు. కరెంటు చార్జీలు కూడా లేవన్నారు . ఉచితంగా 24 గంటలు కరెంటు సరఫరా ఇస్తున్నామన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేస్తున్నదన్నారు. ఇండియాలో మొట్ట మొదటిసారి రైతుబంధు పథకం తీసుకువచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని కేసీఆర్ అన్నారు . రైతుబంధు ప్రస్తుతం ఎకరానికి 10 వేలు ఇస్తున్నామన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఎకరాకు 12 వేలు ఇస్తామన్నారు. తదనంతరం క్రమంగా రూ. 16 వేలకు పెంచుకుంటూ పోతామన్నారు. దురదృష్టవశాత్తు రైతు చనిపోతే రైతు బీమా కింద రూ.5 లక్షలు ఇస్తున్నామన్నారు. అలాగే పేదసాదలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.5వేలకు పెంచుతామన్నారు. ఒకటే రోజు పెంచకున్నా.... మొదట రూ.3వేలు ఇస్తామన్నారు. ఆ తరవాత క్రమంగా రూ.5వేలకు పెంచుతామన్నారు. గతంలో అటవీ ప్రాంతాల్లో తరుచూ మంచం పట్టిన మణ్యం అంటూ వార్తలు వచ్చేవన్నారు. అడవుల్లో ఉండే గిరిజనులు చెలిమల్లో నీళ్లు తాగి అంటువ్యాధులకు గురయ్యేవారన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీళ్లు సరఫరా చేస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాల్లో కుల, మత బేధం లేకుండా ముందుకుపోతున్నామన్నారు. రాష్ట్రంలో అలజడి లేదు. శాంతి యుత పద్ధతిలో ముందుకు పోతూ అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు.

### అభివృద్ధి ఇలాగే కొనసాగాలి

తెలంగాణ తెచ్చిన వాడిగా మీ అందరికీ మనవి చేసేది ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే.. గులాబీని గెలిపించాల్సిందేనని అన్నారు. నాకు వందశాతం భరోసా ఉందని.... మళ్లీ బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుందన్నారు. మళ్లీ రాష్ట్రాన్ని ఉజ్వలమైన తెలంగాణగా ముందుకు తీసుకెళ్లేందుకు, బీఆర్ఎస్ పార్టీకి ఉండాలని ఈ సందర్భంగా ప్రజలను కోరుకుంటున్నామన్నారు. మన రాష్ట్రం మనకు ఉంటే బలవంతగా తీసుకెళ్లి తెలంగాణ ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా ఆంధ్రలో కలిపారన్నారు. మన రా ష్ట్రం మనకే ఉండేదుంటే మన దరిద్రం ఎప్పుడో పోయేదన్నారు. ప్రాజెక్టులు ఎప్పుడో పూర్తయ్యేన్నారు. ధనిక రాష్ట్రంగా ఉండే వాళ్లమన్నారు. అయితే సమైక్య పాలకుల దృక్పథం వారి ప్రాంతం పైనే ఉండేదని విమర్శించారు. మన వైపు లేకుండే అందువల్ల మనం చాలా బాధలు అనుభవించామన్నారు. మన రాష్ట్రం తలసరి ఆదాయం తెలంగాణ ఆవిర్భావానికి ముందు దేశంలో 18 వర్యాంకు ఉండేదన్నారు. కానీ ఇప్పుడు దేశంలో నెంబర్ వన్ గా కొనసాగుతోందన్నారు. సంపద పెరుగుతున్నదన్నారు. పెరిగిన సంపద రైతాంగానికి, పేదలకు , పెన్షన్లకు పెంచుతున్నామన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన సంపద కాంగ్రెస్ వారు పంచుకుతిన్నారు. కానీ ప్రజలకు ఇవ్వలేదని కేసీఆర్ విమర్శించారు.

### రెండు సీసాలు తాగి ఓట్లు గుద్దుదామా?

కృష్ణా, గోదావరి నదులు ఉన్నా.... యాభై యేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస నీళ్లు ఇవ్వడం చేతకాలేదని కేసీఆర్ ధ్వజమెత్తారు. వారి పాలనలో తాగునీటి, సాగునీటి రంగానికి నీళ్లు ఎందుకు ఇవ్వలేకపోయారో దమ్ముంటే చెప్పాలని సవాల్ విసిరారు. చేనేత కార్మికులను ఎందుకు ఆదుకోలేదని నిలదీశారు. ఐదేళ్లకోసారి ఒకసారి వచ్చి.. ఇన్ని సీసాలు తెచ్చి.. ఇగ రాబిడ్డ ఇగరా.. రెండు సిసాలు తాగు.. ఓటు గుద్దు. వాళ్లకా ఓట్లు వేసిది? అని ప్రశ్నించారు. టూరిస్టుల్లా ఐదేళ్లకోసారి వచ్చేవాళ్ల మాటలను విశ్వసించవద్దన్నారు.

## టిడిపి`జనసేన మినీ మేనిఫెస్టో

**ఇరు పార్టీల ప్రాధాన్యాలతో 11 అంశాలు**


**సూక్ష్మ, చిన్న, మధ్య తరహా స్టార్టప్ సంస్థలరు 10లక్షల రాయితీ**

**ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు**

**అమరావతే రాజధానిగా కొనసాగింపు**

**పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం**

**వివరాలు వెల్లడిరచిన మాజీమంత్రి యనమల**




అమరావతి, తెలంగాణ వీణ : టీడీపీ`జనసేన కూటమిలో భాగంగా ఎన్నికల సన్నద్ధతలో కీలక పాత్ర పోషించే మినీ మేనిఫెస్టోని ఇరు పార్టీలు ఇవాళ ప్రకటించాయి. 11 అంశాలతో కూడిన ఈ మేనిఫెస్టో ప్రజాకర్షకంగా ఉంది. వాటిల్లో టీడీపీ ప్రతిపాదించిన 6 పథకాలకుతోడు జనసేన సూచించిన 5 పథకాలను మేనిఫెస్టోలో చేర్చారు. మాజీ మంత్రి, టీడీపీ నేత యనమల రామకృష్ణుడు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడిరచారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు రూ. 10లక్షల వరకూ రాయితీ, ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు, అమరావతే రాజధానిగా కొనసాగింపు, పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం వంటివి కొత్తగా మినీ మేనిఫెస్టోలో చేర్చారు. దీనిని సూపర్ సిక్స్‌గా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. 11 అంశాలతో మినీ మేనిఫెస్టో రూపొందించాం. ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపై ప్రాథమికంగా చర్చించాం. ఇప్పటికే టీడీపీ సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టోపై ప్రజల్లోకి వెళ్తోంది. రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయి. వాటిని సీఎం జగన్ పరిష్కరించట్లేదు. ఆ సమస్యల్ని పరిష్కరించేందుకు ఉమ్మడి కార్యచరణ రూపొందిస్తాం. తుది మేనిఫెస్టో విడుదల చేసే ముందు వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చిస్తామని ఇరు నేతలు ప్రకటించారు. ఈ మీటింగ్ విశేషాలను పార్టీల అధినేతల దృష్టికి తీసుకెళ్తాం. సౌభాగ్య పదం పేరుతో యువత వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించే అంశాన్ని జనసేన ప్రతిపాదించింది. సంపన్న ఆంధ్రప్రదేశ్ పేరుతో అభివృద్ధికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు రచించాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన చేస్తాం. అసమానతలు తొలిగి ఆర్థిక వ్యవస్థ బాగుపడేలా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు ముత్తా శశిధర్ మాట్లాడుతూ... 'జనసేన వైపు నుంచి ఆరు ప్రతిపాదనలు పెట్టాం. యువతకు, మహిళలకు పవన్ కొన్ని హామీలిచ్చారు. అలాగే వివిధ వర్గాలకు వారాహి యాత్రలో పవన్ హామీలిచ్చారు. మేం ప్రతిపాదించిన కొన్ని అంశాలు టీడీపీ ప్రతిపాదించిన అంశాల్లోనూ ఉన్నాయని పేర్కొన్నారు. జనసేన ` తెలుగుదేశం పార్టీల మధ్య నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణకు జనసేన పక్షాన పవన్ కళ్యాణ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఉభయ పక్షాల సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణను` 'పాయింట్ ఆఫ్ కాంటాక్ట్' గా నియమితులైన వారు సమన్వయపరచాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయిలో చేపట్టే కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకువెళ్లడంపై చర్చించారు. ఇరు పక్షాల నేతలు నియోజకవర్గ ఆత్మీయ సమావేశాలలో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. 17వ తేదీ నుంచి నియోజకవర్గ స్థాయిలో జరగబోయే ఇంటింటికీ కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారంటీ, ఓటర్ లిస్ట్ పరిశీలన తదితర అంశాలను విజయవంతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించామన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల జివో నిబంధనలు సడలించాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు**

అమరావతి,నవంబర్13(ఆర్ఎన్ఎ): జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల జివో నిబంధనలు సడలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం స్వాగతిస్తున్నాం. అదే సమయంలో ఇటీవల వచ్చిన జిఓలో ఉన్న కొన్ని అంశాలు ప్రభుత్వ ఉద్దేశాన్ని నెరవేర్చే విధంగాలేవు. మొదటిది జర్నలిస్టులు 40శాతం షేర్ ఇవ్వాలన్న నిబంధన సరికాదు. స్థలం కోసమే లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. కాబట్టి ప్రభుత్వమే గతంలో ఇచ్చినట్లు ఉచితంగా (నామినల్ రేట్‌కి) ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే ఇచ్చిన నిబంధనల్లో పేర్కొన్న అంశాల్లో జర్నలిస్టు భార్యకుగానీ, జర్నలిస్టుకుగానీ ఇల్లు ఉంటే ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలానికి అర్హులు కాదని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాదిమంది జర్నలిస్టులకు న్యాయం జరిగే అవకాశం లేదు. ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టుకు సమాచార పౌర సంబంధాల శాఖ జారీచేసిన అక్రిడిటేషన్‌ను ప్రామాణికంగా తీసుకుని అర్హులను ఎంపిక చేసి వారికి స్థలాలు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇళ్ళ స్థలాల జిఓకు నెంబరు లేదు. నెంబరు కేటాయించాలని కోరుతున్నాను.' అని అన్నారు.

## అవగాహన లేని సిఎం జగన్

తెలంగాణ వీణ : ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధికి తోడ్పాటు అందించింది టీడీపీ పార్టీయే. ఈ నాలుగేళ్లలో మసీదుల మరమ్మత్తులకు ఒక్క రూపాయి కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. ఇకనైనా మోసపూరితమైన మాటలు చెప్పడం వైసీపీ నాయకులు మానుకోవాలని రాజశేఖర్ అన్నారు.




# విషాదం నింపిన వేర్వేరు ప్రమాదాలు

**పలు ప్రమాదాల్లో 8మంది మృతి**

**కోనసీమ జిల్లా రోడ్డు ప్రమాదంలోముగ్గురు దుర్మరణం**

**కడప జిల్లాలో బైక్,లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి**

**మున్నేరు వాగులో మునిగి ముగ్గురు మృత్యువాత**

విజయవాడ, తెలంగాణ వీణ: ఆంధ్రప్రదేశ్‌లో ఒకే రోజు వేర్వేరు ఘటనల్లో 8 మంది యువకులు మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు, కడప జిల్లా పందిళ్లపల్లి వద్ద బైక్ ను లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద మున్నేరు వాగులో మునిగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా యానాం జాతీయ రహదారిపై బైక్ పై వెళ్తున్న ముగ్గురు యువకులు ట్రాక్టర్ ను ఢీకొట్టి ప్రాణాలు కోల్పోయారు. బైక్ తో వేగంగా వస్తూ ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొనగా ముగ్గురు స్పాట్ లోనే చనిపోయారు. మరో యువకుడికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు తాళ్లరేవు మండలం రచ్చవారిపేటకు చెందిన ఓలేటి శ్రీను (28), ఓలేటి రాజు(26), ఎదుర్లంక గ్రామం రామాలయంపేటకు చెందిన పాలేపు ప్రసాద్ (24)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో రచ్చావారిపేటకు చెందిన రచ్చ శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. నలుగురూ కలిసి పెయింటింగ్ పనులు చేసుకుంటుండగా, ఒకే బైక్ పై వెళ్తూ ట్రాక్టరును ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.




అటు, వైఎస్ఆర్ జిల్లా కమలాపురం పందిళ్లపల్లి వద్ద బైక్ ను లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. ప్రకాశం జిల్లా పొన్నలూరుకు చెందిన బింగి మహేశ్ (31), బింగి చిన్న మోహన్(29) నల్లలింగాయపల్లెలో తాపీమేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున పెట్రోల్ బంకు నుంచి ద్విచక్రవాహనంపై పెట్రోల్ తీసుకుని వెళ్తుండగా పందిళ్లపల్లి వద్ద కడప ` తాడిపత్రి జాతీయ రహదారిపై వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలంలోని కీసర వద్ద మున్నేరు వాగులో ఈతకు దిగి ఐదుగురు యువకులు గల్లంతయ్యారు. సరదాగా ఈత కొట్టేందుకు వచ్చిన వీరు లోతు తెలియక నీటిలో మునిగిపోయారు. సమీపంలోని స్నేహితులు కేకలు వేయడంతో స్థానికులు పరుగున వచ్చి వారిని బయటకు తీశారు. అప్పటికే ముగ్గురు యువకులు మృతి చెందగా, మిగిలిన ఇద్దరిని నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతులు ఐతవరం గ్రామానికి చెందిన చేజర్ల దినేశ్, యడవల్లి గణెళిష్, గాలి సంతోష్ కుమార్ గా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో ఆదివారం రాత్రి ఓ బైక్ ను లారీ ఢీకొట్టింది. అనంతరం సుమారు 20 కి.మీ వరకు బైక్‌ను ఈడ్చుకెళ్లింది. కొంతమంది తమ బైక్ ను జాతీయ రహదారి పక్కన ఓ హోటల్ వద్ద నిలపగా, ఆ సమయంలో అటుగా వచ్చిన లారీ వేగంగా బైక్ పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. దీనిపై బాధితులు పోలీసులకు సమాచారం అందించారు. లారీని ఆపకపోవడంతో కొయ్యలగూడెం పోలీసులు అప్రమత్తమై తూ.గో జిల్లా దేవరాపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో డైమండ్ జంక్షన్ వద్ద లారీని అడ్డగించిన పోలీసులు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. బైక్ ను అలాగే తీసుకురావడంతో తుక్కు తుక్కుగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# టిడిపి,జనసేనల ఉమ్మడి పోరాటం

**నిరంతరం ప్రజల్లో ఉండేలా ప్లాన్**

**ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు, ఉమ్మడి ప్రచారం**

అమరావతి, తెలంగాణ వీణ: త్వరలోనే ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించాలని తెలుగుదేశం,జనసేన ఇరుపార్టీల నాయకులంతా నిర్ణయించారు. ఇప్పటి నుంచే ప్రజల్లోనే ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో టీడీపీ`జనసేన ఆత్మీయ సమావేశాలు జరపాలని నిర్ణయించాయి. అనంతరం ఈ నెల 18 నుంచి ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ఆందోళనలు చేయాలని నిర్ణయించుకున్నారు. వీలైనంత త్వరగా ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని ఈ రెండు పార్టీలు భావిస్తున్నాయి. టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ టీడీపీ ఆఫీసులో సమావేశం అయింది. కలసి పోటీ చేయబోతున్నందున ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ఇప్పటికే టీడీపీ తమ పార్టీ మహానాడులో మినీ మేనిఫెస్టోన ప్రకటించారు. ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇప్పుడు జనసేన పార్టీ కూడా కలిసినందున ఆ పార్టీ ఆలోచనలు కూడా తీసుకుని ఉమ్మడి మేనిఫెస్టోపై దృష్టి సారించాయి. ఉమ్మడి మేనిఫెస్టో కమిటీకి సంబంధించి రెండు పార్టీల నుంచి కమిటీలను నియమించారు. ఈ కమిటీలు టీడీపీ ఆఫీసులో సమావేశం అయ్యాయి. రెండు పార్టీల నుంచి వచ్చిన ప్రతిపాదనలపై ఈ కమిటీ చర్చించింది. టీడీపీ రాజమహేంద్రవరం వేదికగా సూపర్ సిక్స్ హామీలు ప్రకటించిన సంగతి తెలిసిందే. మహిళల కోసం మహా శక్తి, రైతుల కోసం అన్నదాత, యువత కోసం యువ గళం, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్, ఇంటింటికీ మంచినీరు హామీలు ఇచ్చింది. జనసేన కూడా షణ్ముఖ వ్యూహంలో భాగంగా ఆరు ప్రతిపాదనలు తీసుకువచ్చింది. రైతులు, యువత, భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడం, ఎస్సీ`ఎస్టీ సబ్ ఎ`లాన్ నిధులను సద్వినియోగం చేయడం వంటి అంశాలను ముందుకు తెచ్చి తెచ్చింది. మేనిఫెస్టో కమిటీలో సభ్యులుగా తెలుగుదేశం పార్టీ నుంచి సభ్యులుగా పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ అధికార ప్రతినిధి పట్టాభి ఈ ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన కమిటీలో ఉండగా....జనసేన పార్టీ నుంచి జనవాణి సమన్వయకర్త వరప్రసాద్, రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సభ్యుడు ముత్తా శశిధర్, జనసేన అధికార ప్రతినిధి శరత్ కుమార్ సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరినీ కదిలించేలా మేనిఫెస్టోను రూపొందించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించాయి. మహిళలు, రైతులు, యువత, బీసీ, పేదలే టార్గెట్‌గా ఇరు పార్టీలు పలు ప్రతిపాదనలు తీసుకువచ్చింది. ఉమ్మడి మేనిఫెస్టో ద్వారా ప్రజలకు టీడీపీ, జనసేన కూటమిపై మరింత నమ్మకం పెరిగేలా చేయాలని భావిస్తున్నాయి. అందుకోసమే కమిటీని ఏర్పాటు చేసి ఏయే అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలన్నదానిపై కూలంకశంగా చర్చించారు.

## సిపిఎం దిగ్గజ నేత బాసుదేవ్ ఆచార్య కన్నుమూత

**సిఎం మమతా బెనర్జీ, సిపిఎం నేతల సంతాపం**

హైదరాబాద్, తెలంగాణ వీణ : ప్రముఖ సీపీఎం నేత, పశ్చిమ బెంగాల్‌లోని బంకురా నుంచి తొమ్మిది సార్లు ఎంపీగా ఎన్నికైన బాసుదేవ్ ఆచార్య (81) కన్ను మూశారు. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. దీంతో రాజకీయ వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గత కొంత కాలంగా ఆయన వృద్ధాప్య కారణాలతో బాధపడుతున్నట్టు సమాచారం. బాసుదేవ్ మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎండీ సెలీమ్ నివాళులర్పించారు. ఆయ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్‌గా కూడా పనిచేశారు. నిజాయితీ రాజకీయాలకు పెట్టింది పేరుగా నిలిచారు. పశ్చిమ బెంగాల్‌లోని బంకురా లోక్‌సభ నియోజకవర్గానికి 9 సార్లు ఎంపికూ బాసుదేవ్ ఆచార్య బంకురాకు పర్యాయపదంగా నిలిచారు. 1980 నుంచి 2014 వరకు దాదాపు 34 ఏళ్ల పాటు ఎంపీగా ఉన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి మున్మున్ సేన్ చేతిలో ఓడిపోయారు. 1942 జూలై 11 న పురూలియాలో జన్మించారు బాసుదేవ్. విద్యార్థి జీవితం నుండి చురుగ్గా ఉంటూ విద్యార్థి నాయకుడిగా, తరువాత కార్మిక నాయకుడిగా ఎదిగారు. అక్కడి గ్రామీణ గిరిజన సంఘం ఉద్యమంలో కీలక భూమికను పోషించారు. పశ్చిమ బెంగాల్ రైల్వే కాంట్రాక్టర్ లేబర్ యూనియన్, ఒఎఅ ఏజెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, ఆ`పఅ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ , ఇతరులకు అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. అనేక పార్లమెంటరీ కమిటీలకు పనిచేసిన ఆచార్య 25 ఏళ్లపాటు రైల్వే స్టాండిరగ్ కమిటీలో ఉన్నారు. ఆయనకు తెలంగాణతో కూడా సంబంధాలు ఉన్నాయి. ఆయన కూతురును హైదరాబాద్‌కు చెందిన యువకుడికి ఇచ్చి పెళ్లి చేశారు. దీంతో ఆయనకు హైదరాబాద్‌తో బంధుత్వం ఏర్పడిరది.

## నందం సుబ్బయ్య హత్య కేసు

**ప్రొద్దుటూరు టిడిపి నేత ప్రవీణ్‌కుమార్ అరెస్ట్**

**మీడియాతో మాట్లాడుతుండగా పోలీసుల రాక**

కడప, తెలంగాణ వీణ :వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. నందం సుబ్బయ్య హత్య కేసులో నిందితుడిగా ఉన్న



వైసీపీ కార్యకర్త బెనర్జీపై గత నెల 28వ తేదీన తెలుగుదేశం కార్యకర్తలు భరత్, రాము కత్తితో దాడి చేశారు. ఈ దాడికి కుట్ర చేసింది ప్రవీణ్ కుమార్ రెడ్డినేనని పోలీసులుకేసు నమోదుచేశారు. దీంతో అరెస్టు చేస్తారన్న ఉద్దేశంతో గత 17 రోజులుగా ప్రవీణ్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్నారు. సోమవారం తెలుగుదేశం నేతలతో కలిసి ఆయన ఇంట్లో ప్రెస్ మీట్ నిర్వహిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. దాడితో సంబంధం లేకపోయినా.. అక్రమంగా కేసు నమోదు చేశారంటూ ప్రవీణ్ సహా తెలుగుదేశం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ.. జీపు ఎక్కకుండానే.. త్రీ టౌన్ స్టేషన్‌కు నడుచుకుంటూ ర్యాలీగా వెళ్లారు. ప్రవీణ్‌తో పాటు కుటుంబ సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి, కార్యకర్తలు కూడా పాదయాత్రగా ఆయన వెంటే వెళ్లారు. ప్రవీణ్ అరెస్టు ఘటన పట్టణంలో సంచలనంగా మారింది. వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి కుట్రతోనే తనను అక్రమ కేసులో ఇరికించారని ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. వైసీపీ నేత బెనర్జీపై దాడి కేసులో కుట్రదారుడిగా పేర్కొంటూ ప్రవీణ్ కుమార్ రెడ్డిని అరెస్ట్ చేస్తున్నట్లు డీఎస్పీ ప్రకటించారు. దాడి గరన సమయంలో తాను అక్కడ లేకపోయినప్పటికీ తనపై కేసు నమోదు చేయడం పట్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ పోలీస్ స్టేషన్ వరకు నడుచుకుంటూ వెళ్లారు. పోలీసులు జీపు ఎక్కాలని ఎంత ఒత్తిడి చేసినా ఎక్కకుండా నడుచుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ నుంచి వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గత నెల 28న ప్రొద్దుటూరులో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. ఈ బస్సుయాత్రలో టీడీపీ నేత నందం సుబ్బయ్య హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ కార్యకర్త బెనర్జీ సైతం పాల్గొన్నారు. గాంధీ రోడ్డులోని మెడినోవా సర్కిల్ వద్ద వైసీపీ నేత బెనర్జీపై తెలుగు యువత నాయకుడు భరత్ కుమార్ రెడ్డి కత్తితో దాడి చేశాడు. బెనర్జీకి, భరత్ కుమార్ రెడ్డికి వ్యక్తిగత విబేధాలు ఉన్నాయి. బెనర్జీ తల, శరీరంపై తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే బెనర్జీ కుప్పకూలిపోయాడు. అనంతరం భరత్ కుమార్ రెడ్డి కత్తిని సంఘటనా స్థలంలోనే పడేసి బుల్లెట్‌పై పరారయ్యాడు. తెలుగు యువత నాయకుడు భరత్ కుమార్ రెడ్డి ఇన్‌చార్జి జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డికి ప్రధాన అనుచరుడు. ఈ కారణంగా కుట్రదారుడు ప్రవీణ్ కుమార్ రెడ్డినేనని హత్యాయత్నం కేసు పెట్టారు పోలీసులు. దీంతో గత 17 రోజులుగా ప్రవీణ్ కుమార్ రెడ్డి అజ్ఞాత వాసంలో ఉన్నారు. ఈ మధ్యలో పోలీసులు ప్రవీణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పలుమార్లు పోలీస్ స్టేషన్‌కు పిలుపించుకుని మరీ విచారించారు. అయితే తాజాగా అజ్ఞాతవాసం వీడిన ప్రవీణ్ కుమార్ రెడ్డి తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహిస్తుండగా అరెస్ట్ చేశారు. ప్రొద్దుటూరు ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి అరెస్ట్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఖండిరచారు.

## నేడు వరికపూడి ప్రాజెక్టుకు సిఎం జగన్ శంకుస్థాపన

**తాడేపల్లి నుంచి ఉదయం సభాస్థలికి రాక**



గుంటూరు,నవంబర్13 తెలంగాణ వీణ: ఈ నెల 15న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లాలోని మాచర్లలో పర్యటించనున్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుకు సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9.45 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి సీఎం బయలుదేరనున్నారు. మాచర్ల చెన్నకేశవ కాలనీ సభాస్థలి వద్ద వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. మాచర్ల నియోజకవర్గంలో వరికపూడిసెల ప్రాజెక్టు పనులకు ఈ పర్యటన లో శ్రీకారం చుట్టనున్నారు. ఈ తరుణంలో మాచర్లలోని రాయవరం జంక్షన్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్నారు అధికారులు. సభలో ప్రసంగించిన అనంతరం మధ్యాహ్నం తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఆంధ్రప్రదేశ్ రైతులకు అదిరిపోయే శుభవార్త చెప్పారు. కరువు మండలాల ప్రకటనకు, పంటల బీమాకు ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూట మూడు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడంపై రైతులు, ప్రతిపక్షాల నుంచి నిరసన వ్యక్తమైన సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై సీఎం జగన్ తాజాగా స్పందించారు. అర్హులైన రైతులందరికీ పంటల బీమా వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం పల్నాడు జిల్లా మాచర్లకు వెళ్లనున్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.షెడ్యూల్ ప్రకారం.. బుధవారం ఉదయం 9.45 గంటలకు సీఎం జగన్ తన తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరతారు. నేరుగా మాచర్లకు చేరుకుంటారు. అక్కడ చెన్నకేశవ కాలనీ ఎదురుగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశం సభాస్థలి వద్దనే వరికపూడిసెల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో

## నాంపల్లి ప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు సంతాపం**

అమరావతి, తెలంగాణ వీణ: నాంపల్లి అగ్ని ప్రమాదం ఘటనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. అగ్నిప్రమాద ఘటన దిగ్భ్రాంతికరమని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలో చోటు చేసుకున్న ఘోర అగ్నిప్రమాదంలో తొమ్మిది మంది మృత్యువాతపడ్డారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనైట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి ([illegible]జీనిఙజీనిజీ ఉనీలసనిపనిబి) విజ్ఞప్తి చేశారు. గాయాల పాలైనవారికి, అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. భవనాల్లో రసాయనాలు, ఇంధనాలు నిల్వ చేయడం వల్లే ఈ ఘోరం చోటు చేసుకొందని ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు. నివాస ప్రాంతాల్లో ప్రమాదాలకు ఆస్కారం ఇచ్చేవాటిని నిల్వ చేయకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణపై మాట్లాడాలి

ఆదోని, తెలంగాణ వీణ : ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె ఆది కృష్ణమ్మ ప్రశ్నించారు. సోమవారం ఆమె ఆదోనిలో మాట్లాడారు. వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చినా జగన్ రెడ్డి స్పందించడం లేదన్నారు. దళితుల చిరకాల వాంఛ వర్గీకరణకు జగన్ అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై నాలుగున్నరేళ్లలో ఒక్కరోజు కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించలేదన్నారు. సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యమన్నారు. మాదిగ, మాల కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి కూడా జగన్ ప్రభుత్వం కేటాయించలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌కు బుద్ధి చెప్పేందుకు ఎస్సీలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# పలువురు పోలీసు అధికారుల బదిలీ

**హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీఈసీ చర్యలు**

**పోలీసు అధికారుల బదిలీకి ఆదేశాలు జారీ**




హైదరాబాద్, తెలంగాణ వీణ : రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిశితంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీలకు ఎవరైనా అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారే ఫిర్యాదులు రాగానే సీఈసీ స్పందిస్తోంది. దర్యాప్తు చేసిన తర్వాత ఆరోపణలు నిజమని తేలితే సదరు అధికారులపై చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పలువురు ఐఏఎస్?, ఐపీఎస్?లను బదిలీ చేసిన ఎన్నికల కమిషన్.. పోలీసు అధికారుల బదిలీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో తాజాగా మరికొంత మంది పోలీసు అధికారులు బదిలీ అయ్యారు. అధికార పార్టీ బీఆర్?ఎస్?కు పోలీస్, ఎక్సైజ్ అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ బీజేపీ నేత, సనత్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి.. సీఈఓ వికాస్‌రాజ్‌కు కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా కాంగ్రెస్, బీఎస్పీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి సైతం ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు వెళ్లాయి. వాటిపై నిజానిజాలు తెలుసుకుంటున్న ఎన్నికల సంఘం.. ఆ తర్వాత చర్యలు చేపడుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే 10 మంది ఐపీఎస్?లతో పాటు పలువురు ఐఏఎస్?లు బదిలీ అయ్యారు. ఆ తర్వాత కరీంనగర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ బదిలీకి సీఈసీ ఆదేశాలు జారీ చేయడంతో ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చర్యలు తీసుకున్నారు. వచ్చే ఫిర్యాదుల ఆధారంగా కేంద్రం ఎన్నికల సంఘం నిఘా పెడుతోంది. రాజకీయ పార్టీల ప్రచారం ముమ్మరమయ్యేకొద్దీ.. కొంత మంది అధికారులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్?ఎస్? అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్ష నాయకులు ఫిర్యాదులు చేస్తున్నారు. రెండు నెలల క్రితం జరిగిన బదిలీల్లో పూర్తిగా అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వాళ్లకే పోస్టింగ్‌లు దక్కాయని ఇతర రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. తగిన ఆధారాలు ఉన్న వాళ్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బదిలీలు చేస్తున్నారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 2 రోజుల క్రితం 14 మంది సీఐలను సీపీ సందీప్ శాండిల్య బదిలీ చేశారు. బోరబండ, సైఫాబాద్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసే పలువురు సీఐలను బదిలీ చేశారు. ఎస్?ఆర్?నగర్ సీఐగా పనిచేసిన సైదులును బదిలీల్లో భాగంగా కీలకమైన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్‌కు పంపించారు. రాజకీయ పలుకుబడితోనే మంచి పోస్టింగ్ దక్కిందనే ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లడంతో సైదులును సైబర్ క్రైమ్స్‌కు బదిలీ చేశారు. అచ్చంపేటలో శనివారం రాత్రి గొడవలు జరిగాయి. ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై దాడి జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలే చేశారంటూ ఆయన ఆరోపించారు. పోలీసుల సహకారంతో గువ్వల బాలరాజు డబ్బులు పంచుతుండగా అడ్డుకోవడానికి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలనే సీఐ అనుదీప్ కొట్టడంతో పాటు బెదిరింపులకు దిగారని పీసీసీ నాయకులుకేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రచారం సందర్భంగా పక్షపాతం చూపిస్తున్నారని పలువురు పార్టీల నేతలు పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం నుంచి మొదలుకొని పలు విషయాలను పోలీసులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏ మాత్రం తేడా వచ్చినా పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.

## కాంగ్రెస్ 70కి పైగా స్థానాల్లో గెలుస్తుంది

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**




జగిత్యాల,తెలంగాణ వీణ : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో పరిశ్రమలకు కోత పెట్టి రైతులకి సాగు నీటి కోసం తొమ్మిది గంట విద్యుత్ అందించాము అని ఆయన తెలిపారు. విద్యుత్ పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు.. ఒక ఎకరానికి 3 గంటల విద్యుత్ సరిపోతుందని రేవంత్ రెడ్డి అన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 70కి పైగా స్థానాలను గెలుస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో యథేచ్ఛగా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన జరుగుతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులను విధుల్లో నుండి తొలగించాలి.. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకానికి అనుమతులు మంజూరు చేసి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన అధికారులను తక్షణమే విధుల్లో నుండి తొలగించాలి అని ఆయన డిమాండ్ చేశారు. విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ ఒకవైపు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు చూస్తుంటే.. మరో వైపు జగిత్యాల జిల్లాలో యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ అధికారులకు అనుమతులు మంజూరు చేస్తుండడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. జిల్లాలో యంత్రాంగం ఉందా అనే అనుమానం కలుగుతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 437లో మట్టి తవ్వకాలకు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మైనింగ్ అధికారులు క్వారీకి అనుమతులు మంజూరు చేశారన్నారు.

## తమిళనాడులో గ్రామాల్లో చిరుత హల్చల్

**ఓ ఇంట్లో దూరిన చిరుత**

**పట్టుకునే క్రమంలో ఫైర్ సిబ్బందిపై దాడి**



కున్నూర్, తెలంగాణ వీణ : తమిళనాడు నీలగిరి జిల్లా కున్నూర్ –టీ ఎస్టేట్ పరిధిలోని గ్రామాల్లో చిరుత హల్చల్ చేస్తుంది. ఓ ఇంట్లో దూరిన చిరుతను పట్టుకునే క్రమంలో ఫైర్ సిబ్బందిపై దాడి చేసింది. చిరుత దాడిలో ముగ్గురు ఫైర్ సిబ్బంది సహా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స కల్పిస్తున్నారు. చిరుతని పట్టుకునేందుకు ఫైర్ సిబ్బంది ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. సీసీ కెమెరాల్లో చిరుత కదలికలను గుర్తించారు. చిరుతను బంధించే వరకు అటవీ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అధికారులు. చిరుత దాడితో కున్నూర్ పరిసర ప్రాంతాల గిరిజనులు భయాందోళన చెందుతున్నారు.దీపావళి పండుగ సందర్భంగా గ్రామాల్లో బాణసంచాలు పేల్చడంతో చిరుత భయంతో ఇళ్లలోకి చొరబడినట్లు భావిస్తున్నారు. గత 15 గంటలుగా అది ఇళ్లలోనే ఉండగా.. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## ప్రాణాలు తీసిన ఈత సరదా

**ముగ్గురు యువకులు మృతి**

**ప్రాణాపాయ స్థితిలో మారో ఇద్దరు**



నందిగామ, తెలంగాణ వీణ :ఈత సరదా ముగ్గురి యువకుల ప్రాణాలు తీసింది. మారో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కంచికచర్ల మండలం కేసర మున్నేరులో ఈత కోసం వెళ్లి ఐదుగురు వ్యక్తులు గల్లంతయ్యారు. నందిగామ మండలం ఐతవరం గ్రామానికి చెందిన 8 మంది యువకులు సరదాగా ఈత కోసం కీసర మున్నేటికి వెళ్లారు.. ఈ క్రమంలో ఒక వ్యక్తి నీటిలో మునిగిపోవడంతో అతని కాపాడే ప్రయత్నం మరొకరు చేయగా ఆ యువకుడు కూడా నీటిలో మునిగిపోవడంతో మరో ఇద్దరు వ్యక్తులకు వారిని కాపాడే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో 8మంది వ్యక్తులు ఒకరి వెంట ఒకరు నీటిలో మునిగిపోవడంతో ముగ్గురు యువకులు సేఫ్ గా బయటకు వచ్చేశారు. మిగిలిన ఐదుగురు యువకులు నదిలో గల్లంతు అవ్వడంతో స్థానికులు, పోలీసులు లో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన ఐదుగురు యువకులను బయటకు బయటకు తియ్యగా వీరిలో ముగ్గురు యువకులు అప్పటికే మృతి చెందారు. మరో ఇద్దరు యువకులు పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని హుటాహుటిన విజయవాడ ప్రభుత్వా ఆస్పత్రికి తరలించారు. రెండు రోజులు సెలవులు కావడంతో సరదాగా ఈతకు వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. ముగ్గురు యువకుల మృతిలో ఐతవరంలో విషాధ చాయలు అలుముకున్నాయి.మృతులను నందిగామ మార్చురీకి తరలించారు. ప్రతీ ఏడాది కృష్ణ నది చివర్లో, పాయల్లో పదుల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఈత సరదతో ఇప్పటి వరకు ఇలా అనేకమంది కృష్ణ నదిలో పడి చనిపోయారు%ౌ%ా% కనీసం ఇప్పటికైనా ఇలాంటి ప్రమాదకర ప్రదేశాల్లో డేంజర్ బోర్డ్స్ తో పాటు సెక్యూరిటి పెంచాలని కోరుతూన్నారు స్థానికులు.

## తిరుపతిలో చెడ్డీగ్యాంగ్ హల్చల్..



తిరుపతి, తెలంగాణ వీణ : ఆధ్యాత్మిక నగరం తిరుపతి నగరవాసుల్లో చెడ్డీ గ్యాంగ్ టెన్షన్ వెంటాడుతోంది. గత 3 రోజుల క్రితం ఆటో నగర్ లోని మారుతి షో రూంలో చోరీ కి ప్రయత్నించింది ఈ గ్యాంగ్. అక్కడేమి దొరక్కపోవడంతో వెళ్లిపోయిన ముఠా..రెండ్రోజుల క్రితం శ్రీవారి విల్లాస్‌లో చోరికి ప్రయత్నించింది. తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి దగ్గర ఉన్న శ్రీవారి విల్లాస్ నెంబర్ 31 లోకి అర్ధరాత్రి చెడ్డీ గ్యాంగ్ ముఠా చొరబడిరది. ఇంట్లో నగదు, బంగారం ఏమి దొరకక పోవడంతో వెనుదిరిగింది. చెడ్డీ గ్యాంగ్ నగర శివార్లోని ఇళ్లను టార్గెట్ చేస్తోంది. పగటి సమయంలో రెక్కి నిర్వహించి, రాత్రి సమయంలో చోరీలకు ప్రయత్నిస్తోందని చెబుతున్న పోలీసు యంత్రాంగం ప్రజల్ని అప్రమత్తం చేస్తోంది. చెడ్డీ గ్యాంగ్ కోసం గాలిస్తున్న తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలంటోంది. ఎవరైనా తలుపుకొట్టినా, కాలింగ్ బెల్ కొట్టిన శబ్దం వస్తే తొందరపడి డోర్ ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఎక్కడైన అనుమానిత వ్యక్తులు కనిపించినా, చెడ్డీగ్యాంగ్ గా భావిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.ఇళ్లల్లోకి చొరబడి దోపిడీలకు పాల్పడే అత్యంత ప్రమాదకరమై చెడ్డి గ్యాంగ్ అడ్డుకునే ప్రయత్నం చేస్తే దాడులకు తెగబడే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తోంది. నగర శివారు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర భయాందోళన వ్యక్తమవుతోంది. చెడ్డి గ్యాంగ్ ఫింగర్ ప్రింట్స్ ను సేకరించిన జిల్లా పోలీస్ అండ్ రంగం రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో పలుచోట్ల దొంగ తనాలకు పాల్పడిన చెడ్డీగ్యాంగ్ గా ఇదేనని భావిస్తోంది. ఈ మేరకు చెడ్డి గ్యాంగ్ ఆచూకీ కనుక్కునే పనిలో ఉన్నామంటున్నారు తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి.

తిరుపతిలో చెడ్డి గ్యాంగ్ కదలికలపై పోలీసులు గట్టిగా నిఘా ఏర్పాటు చేశారు. తిరుపతిలోకి చెడ్డీగ్యాంగ్ ప్రవేశించినట్లు అనుమానిస్తున్నామన్నారు. ఆటోనగర్, చెర్లోపల్లి ప్రాంతాల్లో రెండు చోట్ల చెడ్డిగ్యాంగ్ చోరీలకు ప్రయత్నించిందని వెల్లడిరచారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా కొందరు వ్యక్తులు చెడ్డీ ధరించి కర్రలు కత్తులు పట్టుకొని సంచరిస్తున్నట్లు గుర్తించామన్నారు. నగర శివారులోని ఇళ్లను చెడ్డి గ్యాంగ్ టార్గెట్ చేస్తోందని చెప్పారు. ఉదయం పూట రెక్కీ నిర్వహించడం రాత్రి సమయంలో చోరీకి ప్రయత్నించడం జరుగుతుందన్నారు. అర్ధరాత్రి 12 నుంచి 5 గంటల మధ్యలోనే చెడ్డి గ్యాంగ్ ఆపరేషన్ మొదలవుతుందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండి అనుమానితులుగా భావిస్తే సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. పోలీస్ యంత్రాంగం మొత్తం చెడ్డిగ్యాంగ్ కదలికలపై అప్రమత్తంగా ఉన్నామన్నారు. పెట్రోలింగ్ పెంచి నిఘా కట్టుదిట్టం చేశామని చెప్పారు. చెడ్డి గ్యాంగ్ కదలికలను పరిశీలిస్తే రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో జరిగిన చోరీలకు పాల్పడిన వారిగా అనుమానిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు ఆనవాళ్లు కూడా సరిపోతున్నాయని, చెడ్డి గ్యాంగ్ లోని ముగ్గురు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారిగా భావిస్తున్నట్టు తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

## చంద్రమోహన్?కు కన్నీటి వీడ్కోలు



హైదరాబాద్, తెలంగాణ వీణ : తెలుగు సినిమా గర్వించదగ్గ నటుడు చంద్రమోహన్? (82) ప్రస్థానం ముగిసింది. చంద్రమోహన్ పార్థివదేహానికి ఆయన తమ్ముడు మల్లంపల్లి దుర్గాప్రసాద్?, పంజాగుట్ట శ్మశాన వాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సినీ ప్రముఖులు, బంధువులు, సన్నిహితులు, అభిమానులు అశ్రనయనాల మధ్య దిగ్గజ నటుడికి అంతిమ వీడ్కోలు పలికారు. చంద్రమోహన్? (82) కన్నుమూశారు. అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. అనంతరం ఆయన పార్థివ దేహాన్ని ఫిల్మ్?నగర్?లోని నివాసంలో ఉంచారు. చంద్రమోహన్? మృతి పట్ల యావత్? సినీ ఇండస్ట్రీ దిగ్భ్రాంతికి లోనైంది. సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో జన్మించిన చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్ రావు. 1966లో 'రంగుల రాట్నం' సినిమాతో తెరంగేట్రం చేసిన ఆయన 6 దశాబ్దాల సుదీర్ఘ కెరీర్?లో 600కిపైగా చిత్రాల్లో నటించి ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారు.తెలుగుతో పాటు పలు తమిళ సినిమాల్లోనూ నటించారు. కెరీర్ తొలుత హీరో క్యారెక్టర్లు చేసిన ఆయన.. ఆ తర్వాత కమెడియన్?గా క్యారెక్టర్? ఆర్టిస్ట్?గా తన విలక్షణ నటనతో అందరినీ అబ్బురపరిచారు. 'బంగారు పిచుక', 'ఆత్మీయులు', 'తల్లిదండ్రులు', 'బొమ్మబొరుసు', 'సీతామాలక్ష్మి', 'శంకరాభరణం','తాయారమ్మ బంగారయ్య','ఇంటింటి రామాయణం', 'కొరికలే గుర్రాలైతే', 'మంగళ తోరణాలు' 'కొత్తనీరు', 'సంతోషిమాత వ్రతం', 'మూడు ముళ్లు', 'చంటబ్బాయ్', 'శ్రీ షిరిడీ సాయిబాబా మహాత్యం','వివాహ భోజనంబు', 'త్రినేత్రుడు', 'యోగి వేమన', 'ఆదిత్య 369', 'పెద్దరికం', 'గులాబీ', 'రాముడొచ్చాడు','నిన్నే పెళ్లాడతా', 'ప్రేమించుకుందాం రా', 'చంద్రలేఖ', 'అందరూ హీరోలే' లాంటి సినిమాల్లో నటించారు.సీనియర్? నటీనటులతోనే కాకుండా యంగ్? స్టార్స్?తోనూ చంద్రమోహన్? స్క్రీన్? షేర్? చేసుకున్నారు. తన కెరీర్?లో ఆయన రెండు ఫిలింఫేర్, ఆరు నంది అవార్డులు అందుకున్నారు. 'పదహారేళ్ల వయసు', 'సిరి సిరి మువ్వ' సినిమాల్లో ఆయన నటనకుగాను ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డులు దక్కాయి. 2005లో 'అతనొక్కడే' సినిమాకు ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు అందుకున్నారు. 1987లో 'చందమామ రావే' సినిమాకు ఉత్తమ కమెడీయన్‌గా నంది అవార్డు అందుకున్నారు.

## 17న తెలంగాణలో అమిత్ షా పర్యటన

**25, 26, 27తేదీలలో మోడీ పర్యటన**

**పూర్తిస్థాయిలో ప్రచారంపై దృష్టి పెట్టిన బీజేపీ**

**17న మేనిఫెస్టో విడుదలచేసే అవకాశం**

హైదరాబాద్, తెలంగాణ వీణ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో భారతీయ జనతా పార్టీ స్పీడు పెంచింది. పక్కా వ్యూహాలతో బీజేపీ పూర్తిస్థాయిలో ప్రచారంపై దృష్టి పెట్టింది. ఇక నుంచి ముఖ్య నాయకులను రంగంలోకి దించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచి ప్రధాని మోడీ సహా.. అమత్ షా, పలువురు కీలక నేతలు తెలంగాణలో పర్యటించారు. అయితే, ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో కీలక నేతలతో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించాలని బీజేపీ యోచిస్తోంది. దీనిలో భాగంగా ఈ నెల చివరి వారంలో ప్రధాని మోడీ వరస పర్యటనలు ఉన్నాయి. 25, 26,27 తేదీలలో మోడీ తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా టూర్ కి సంబంధించి కూడా ఇప్పటికే షెడ్యూల్ ఖరారు అయినట్టుగా తెలుస్తుంది. ఈనెల 17న అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఒకే రోజు నాలుగు సభలకు బిజెపి ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. నల్గొండ, వరంగల్, గద్వాల్, రాజేంద్రనగర్ లో పబ్లిక్ మీటింగ్స్ ఉండనున్నాయి. ఇప్పటికే పలు రాష్ట్రాలకు సంబంధించిన బీజేపీ నేతలు 119నియోజకవర్గాల్లో పాగా వేసి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు గ్రౌండ్ లెవెల్‌లో పనిచేస్తున్నారు. అయితే, బీజేపీ మేనిఫెస్టోకి సంబంధించి కూడా కూడా క్లారిటీ వచ్చింది. అమిత్ షా పర్యటన 17న ఉన్న నేపథ్యంలో ఆ రోజే మేనిఫెస్టోని రిలీజ్ చేయాలని బీజేపీ భావి స్తోంది. ఇక మేనిఫెస్టో విషయానికి వస్తే సెంటిమెం టును రగిలించే విధంగా కొన్ని ప్రాం తాల పేర్ల మార్పుతో పాటు పలు కీలకమైన అంశా లను పొందుపరిచే అవకాశం కనిపిస్తుం ది. వైద్య, విద్య ఉచితంగా అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టే అవకాశం ఉంది. ఇక జాబ్ క్యాలెం డర్ ఉపాధి అవకాశాలపైన కూడా ప్రకటన చేయా లని బీజేపీ భావిస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు భిన్నంగా మేనిఫెస్టోను రూపొందించి.. ప్రజలను ఆకట్టుకునేందుకు బీజేపీ ప్రణాళికతో ముందుకెళ్తోంది.

## వైఎస్సార్‌టీపీని విలీనం చేసేందుకు వచ్చిన నాయకులకు స్వాగతం

**రాష్ట్రమంత్రి హరీశ్ రావు**

హైదరాబాద్, తెలంగాణ వీణ :: తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. తెలంగాణ ఎన్నికల పోటీ నుంచి టీడీపీ, వైఎస్సార్‌టీపీ తప్పుకున్నాయి. చంద్రబాబు తెలంగాణ ఎన్నికల్లో పోటీ వద్దని చెప్పడంతో కాసాని జ్ఞానేశ్వర్ తీవ్ర అసంతృప్తికి లోనై ఆ తర్వాత బీఆర్ఎస్‌లోకి అనుచరులతో చేరిన విషయం తెలిసిందే. ఇప్పుడు వైఎస్సార్టీపీ వంతు అనిపిస్తోంది. వైఎస్సార్టీపీ నుంచి పలు నేతలు, అన్ని జిల్లాల కోఆర్డినేటర్లు, కార్యకర్తలు, గట్టు రాంచదర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి గులాబీ కండువాలు కప్పి రాష్ట్రమంత్రి హరీశ్ రావు స్వాగతం పలికారు. వైఎస్సార్‌టీపీ పార్టీని బీఆర్ఎస్ పార్టీలో విలీనం చేయడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్వాగతం తెలిపారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో బీఆర్ఎస్‌లో వైఎస్సార్‌టీపీ విలీనం అయినట్టుగానే కథనాలు వస్తుండడం గమనార్హం. తెలంగాణలో పోటీ చేద్దామని ప్రతిపాదించి కాంగ్రెస్ కోసం వెనక్కి తగ్గటంపైన షర్మిల నిర్ణయంతో పార్టీ నేతలు విభేదించారు. ఈ నేపథ్యంలో చాలా మంది వైఎస్సార్‌టీపీ నేతలు పార్టీని వీడారు. ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి హరీష్‌రావు సమక్షంలో గట్టు రాంచందర్ రావు ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, అన్ని జిల్లా కోఆర్డినేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గులాబా పార్టీ కండువా కప్పుకున్నారు. వీరి చేరిక సమయంలో మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేసారు. వైఎస్సార్టీపీని బీఆర్ఎస్ పార్టీలో విలీనం చేయడానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం అంటూ ఆహ్వానించారు. తండ్రి సమానులైన కేసీఆర్‌ను రాజకీయం కోసం నానా మాటలు తిట్టి ఈరోజు రాజకీయాల కోసం పార్టీని గాలికి వదిలేసిన నాయకురాలు షర్మిల అంటూ విరుచుకుపడ్డారు. మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు తెలంగాణ వాళ్లు పార్టీ పెట్టగలుగుతారా, పార్టీ నడపగలుగుతారా అని అవహేళన చేశారు. అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని 14 సంవత్సరాలు పార్టీని నిలబెట్టి, రాష్ట్ర సాధన కోసం చావు అంచుల వరకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు ఒకే ఒక్కడు కేసీఆర్. సమైక్య నాయకులు పార్టీ పెట్టడమంటే పాన్ డబ్బా పెట్టడం కాదు అని అవహేళన చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ వస్తే చీకటిమయం అవుతుందని అన్నారు. తెలంగాణ పథకాలను దేశమే ఆదర్శంగా తీసుకుని అమలు చేసేలా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ . తండ్రి సమానులైన కేసీఆర్‌ను రాజకీయం కోసం నానా మాటలు తిట్టి ఈరోజు రాజకీయాల కోసం పార్టీని గాలికి వదిలేసిన నాయకురాలు షర్మిల.'' అంటూ మంత్రి హరీశ్ రావు విరుచుకుపడ్డారు. పెద్ద మొత్తంలో క్యాడర్ బీఆర్ఎస్‌లో చేరడంతో వైఎస్సార్టీపీ గులాబీ పార్టీలో విలీనం అయిందని వార్తలు వస్తున్నాయి. అయితే, దీనిపై వైఎస్సార్టీపీ చీఫ్ వైఎష్ షర్మిల స్పందించాల్సి ఉన్నది. నిజానికి ఎన్నికలకు ముందు వరకు వైఎస్సార్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసే ప్రయత్నాలు జరిగాయి.



తెలంగాణ వీణ



# హైదరాబాద్

## మహిళా ఓటర్లదే అగ్రస్థానం

**26 జిల్లాలు, 75 స్థానాలు.. మహిళలదే హవా.!**
**తెలంగాణలో తుది ఓటరు జాబితా విడుదల**



రాష్ట్రంలో తుది ఓటరు జాబితా విడుదల చేశారు. రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 26 లక్షల 18 వేల 205 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1 కోటి 62 లక్షల 98 వేల 418 మంది పురుష ఓటర్లు ఉన్నారు.. ఇక మహిళా ఓటర్ల విషయానికి వస్తే 1 కోటి 63 లక్షల 1 వెయ్యి 705 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 2 వేల 676 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఓటర్లు నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇక జిల్లాల వారీగా చూస్తే.. 26 జిల్లాల్లో మహిళలే ఎక్కువ సంఖ్యలో ఉండటం విశేషం. ఏడు జిల్లాలు మేడ్చల్–మల్కాజిగిరి, హైదరాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తిలలో మాత్రమే పురుష ఓటర్లది పైచేయి. మిగిలిన 26 జిల్లాల్లో మహిళా ఓటర్లు ఎక్కువ సంఖ్యగా ఉండటం విశేషం. రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 75 స్థానాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. 44 నియోజకవర్గాల్లో మాత్రమే పురుష ఓటర్లు అధికంగా ఉన్నారు. ఇక ఈసారి ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించటంలో మహిళా ఓటర్లు కీ రోల్ ప్లే చేయనున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో పురష ఓటర్ల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు.

## ఉప్పల్ లో బీజేపీ గెలవడం ఖాయం ;రామ్ ప్రదీప్



తెలంగాణ వీణ, కాప్రా; ఉప్పల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ వీ ఎస్ ఎస్ ప్రభాకర్ ని కమలం పువ్వుకు ఓట్లు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ హెచ్.బి కాలనీలో బిజెపి సీనియర్ నాయకులు,మునుగంటి రామ్ ప్రదీప్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ పార్టీ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ బీజేపీ పార్టీ కి ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఎన్ వీ ఎస్ ఎస్ ప్రభాకర్ కి ఓట్లు భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ ని కూడా నెరవేర్చలేదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## మల్కాజిగిరిలో బీజేపీ ఇంటింటి ప్రచారం...



తెలంగాణవీణ,మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఎన్ రామచంద్ర రావును గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు గౌతమ్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జ్యోతి నగర్ లక్ష్మీ గణపతి దేవాలయంలో సోమవారం పూజలు నిర్వహించి డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసిప్రచారం నిర్వహిస్తూ రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని బారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్ స్టేట్ ఎక్జ్క్యూటివ్ మెంబర్, బాలసుబ్రమణ్యం, రవి, గణేషన్ ప్రకాష్, మనోజ్, రాకేష్, మంజుల, బలరాం, రాజేష్, వెంకట్ యాదవ్, గణేష్, గౌతమ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలు..

తెలంగాణవీణ,కీసర ; బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ఆకర్షితులై పలవురు పార్టీలో చేరుతున్నారు. కీసర మండలం చీర్యాల గ్రామం సర్వే నెంబరు 65లోని సాయి నగర్ కాలనీ అధ్యక్షులు ఎస్.సునీల్ వర్మ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్ చామకూర మల్లారెడ్డి సమీక్షంలో పార్టీలో చేరారు. సునీల్ వర్మతో పాటు సుమారు వందమంది మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సర్వే నెంబరు 65, సాయి నగర్ కాలనీలో నెలకొన్న రోడ్లు , విద్యుత్ వీధి దీపాలు, ఎలక్ట్రికల్ ఫోల్స్, తోనాటు డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల పక్రియ పూర్తియిన వెంటనే కాలనీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంత్రీ కేటీఆర్ ఆదేశాల మేరకు సాయినగర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. మేడ్చల్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్నసంక్షేమపథకాలను ఆకర్షితులై పలురు విద్యావంతులు, మేధావులు బీఆర్ఎస్ చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తోందని ముచ్చటగా మూడో సారీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో ఎస్. సునీల్ వర్మతో పాటు రవీందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయి, కుమార్, సుబ్బరావు, అవీనాష్, చింటూ, బాల్ రెడ్డి, శ్రీనివాస్, మౌలి, సత్తిబాబు, మణిబాబుతో పాటు పలువురు పార్టీలో చేరారు.



## బీఎల్ఆర్‌కు కాలనీ సంఘాల మద్దతు..





తెలంగాణవీణ, కాప్రా ; ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డికి పలు కాలనీసంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయి.పేద ప్రజలకు నిత్యం సేవ చేసే బండారి లక్ష్మారెడ్డి లాంటి ప్రజా సేవకుడు నియోజకవర్గానికి అవసరమంటూ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్, బృందావన్ కాలనీ వాసులు పూర్తి మద్ధతు ప్రకటించారు. కాలనీ అధ్యక్షులు సీతారాంరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని మద్దతు ప్రకటించారు.అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీకే పట్టం కడతామనీ,కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని నమ్మి ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పల్లె ప్యారడైజ్ కాలనీ ప్రెసిడెంట్ దన్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో, కాలనీ వాసులందరూ బీఎల్ఆర్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామా రావు, డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, సాయి రెడ్డి గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ కార్పొరేషన్‌లో ఎన్నికల ఉల్లంఘటన..

**విచ్చలవిడిగా వెలుస్తోన్న ఫ్లేక్సీలు..**
**ఎన్నికల అధికారులకు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదనే విమర్శలు**

తెలంగాణవీణ, జవహర్ నగర్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘనా అధికారులు పట్టించుకోవటం లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ విమర్శించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య పుట్టినరోజు సందర్భంగా జవహర్ నగర్ ప్రధాన దారిలో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన లో భాగమేనన్నారు. కార్పొరేటషన్ పరిధిలో బిఆర్ఎస్ నాయకుల ఆగడాలపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లఘించిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ యాదవ్ డిమాండ్






## బీఆర్ఎస్ ను గెలిపించాలని మర్రి సతీమణి మౌలాలీలో ప్రచారం

తెలంగాణవీణ, మల్కాజిగిరి; మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం మౌలాలీ డివిజన్ లో ఆయన సతీమణీ మమతారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ తోనే అభివృధి సాధ్యమని కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డినే బారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తోందని ముచ్చటగా మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావటం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.



## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన.

తెలంగాణ వీణా: దుండిగల్ 13 నవంబర్. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు 2023 కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన ప్రక్రియ రిటర్నింగ్ అధికారి వంపు విక్టర్ ఆధ్వర్యంలో ఉదయము 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొత్తము 49 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా,అందులో 24 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. మిగతా 25 మంది అభ్యర్థుల నామినేషన్లు సరైన పత్రాలు సమర్పించలేదని తిరస్కరించారు.

## బీఆర్ఎస్‌లో చేరిన తులా ఉమా



తెలంగాణవీణ,కీసర ; బీజేపీ సీనియర్ నాయకురాలు , కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు తుల ఉమా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆమె పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సంద ర్భంగా తుల ఉమా మాట్లాడుతూ.. వేములవాడలో తనకు బీజేపీ టికెట్ ఇచ్చినట్లు ఇచ్చి, వెనక్కి గుంజుకున్నారని ధ్వజమెత్తారు. దీంతో మహిళల పట్లే కాకుండా బీసీల పట్ల బీజేపీ వ్యతిరేక వైఖరి బయటపడిందన్నారు. అనంతరం మం త్రి కేటీఆర్ మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ సూచన మేరకు తా నే తుల ఉమాకు ఫోన్ చేసి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలి పారు. తుల ఉమాకు గతంలో ఉన్న హోదాకంటే మరింత స మున్నత హోదాను ఇచ్చి గౌరవిస్తామన్నారు. గతంలో బీఆ ర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మహిళా విభాగం అధ్యక్షురాలిగా మహిళాభ్యున్నతి కోసం తుల ఉమా కృషి చేశారన్నారు.

## మాల్లారెడ్డి అఫిడవిట్ తప్పుల తడక

తెలంగాణవీణ,కీసర ; రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మాల్లారెడ్డి ఎన్నికల కమిషన్ కు సమర్పించిన అఫిడవిట్ తప్పుల తడకగా ఉంది. మంత్రి మాల్లారెడ్డి సమర్పించిన అఫిడవిట్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ రాంపల్లి దాయారా గ్రామ నివాసి, స్థానిక ఓటర్ కందాడి అంజిరెడ్డి మేడ్చల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సోమవారం ఫిర్యాదు చేశారు. మాల్లారెడ్డి సమర్పించిన అఫిడవిట్ లో ఉన్న తప్పులపై అంజిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేసిన ప్రధాన అంశాలు2014లో చమాకూర మాల్లారెడ్డి ఎంపీగా పోటీ చేసిన సమయంలో సమర్పించిన అఫిడవిట్ లో తన ఇంటర్ విద్యాభ్యాసం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్యాట్ని లో 1973 పూర్తి చేసినట్లు తెలిపారు. – 2018లోమేడ్చల్ ఎమ్మెల్యే గా పోటీ చేసిన సమయంలో ఇంటర్ విద్యాభ్యాసం వెస్లీ కాలేజ్, సికింద్రాబాద్ లో 1973లో పూర్తి చేసినట్లు తెలిపారు. – అలాగే ప్రస్తుతం అంటే 2023 జనరల్ ఎలక్షన్స్ లో మాత్రం రాఘవ లక్ష్మి దేవి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973లో ఇంటర్ విద్య పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఒకే సంవత్సరంలో మూడు కాలేజీల్లో చదివి ఇంటర్ విద్యాభ్యాసం ను మంత్రి మాల్లారెడ్డి ఎలా పూర్తి చేశారో అర్థం కావడం లేదని, మాల్లారెడ్డి చర్యలు, తాను సమర్పించిన అఫిడవిట్ ఓటర్లను తప్పుదోవ పట్టించేలా వుందని, అసాధ్యమైన మంత్రి మాల్లారెడ్డి అబద్ధపు అఫిడవిట్ ను తిరస్కరించాలని కందాడి అంజిరెడ్డి కోరారు. అలాగే 2014లో ఎంపీ గా పోటీ చేసిన సమయంలో తన వయసు 56 సంవత్సరాలుగా పేర్కొన్న మంత్రి మాల్లారెడ్డి 2023లో మాత్రం తన వయసు 70 సంవత్సరాలుగా పేర్కొన్నారు. అంటే 9 యేండ్లలో మాల్లారెడ్డి వయసు 15 సంవత్సరాలు ఎలా పెరిగిందో అర్థం కావడం లేదని అంజి రెడ్డి ఎన్నికల అధికారికి ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. మాల్లారెడ్డి సమర్పించిన అఫిడవిట్ లోను ఆస్తుల వివరాలు తప్పుడుగానే ఇచ్చారని అంజిరెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.





## 7న తెలంగాణకు
# రాహుల్ గాంధీ

**పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు**
**ఆరు రోజుల పాటు ప్రచారంలో పాల్గొనున్న పలువురు నేతలు**
**ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా పర్యటించే అవకాశం**

హైదరాబాద్, తెలంగాణ వీణ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఇదే రోజున పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు ఉండనున్నాయి. నేడోరేపో లోగా ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే పర్యటనలు ఖరారు అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో వివిధ తేదీల్లో ఆరు రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. . ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నందున ఆయా రాష్ట్రాల్లో.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో పాటు జాతీయ స్థాయినేతలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. తెలంగాణ మినహా మిగిలిన 4 రాష్ట్రాల్లో ప్రచారం.. తుది దశకు చేరుకోనుంది. క తెలంగాణలోనూ ప్రచారం చేయడానికి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఇదే రోజున పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు ఉండనున్నాయి. రాష్ట్రంలో వివిధ తేదీల్లో ఆరు రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ రెండు హెలీకాప్టర్‌లను సిద్ధం చేసుకుంది. ఒకే రోజు రాష్ట్రంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే సమావేశాలు ఉండే అవకాశాలున్నాయి. ఇవాళ రేపట్లో ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే పర్యటనలు ఖరారు అయ్యే అవకాశం ఉంది. ప్రతి నియోజకవర్గంలో వీఐపీ పర్యటనలు ఉండేలా కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. ఈ నెల 17వ తేదీ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు పర్యటనలు ఉండే అవకాశాలున్నాయి. తెలంగాణపై ఏఐసీసీ పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. ఇప్పటికే హైదరాబాద్ వచ్చిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్.. రాష్ట్ర రాజకీయాలు, పార్టీ పరిస్థితి, రాష్ట్రంలో జరుగుతున్న ప్రచారం.. నేతల మధ్య అంతరాలు వంటి అంశాలపై ఏఐసీసీ ప్రత్యేక పరిశీలకులతో సమీక్షించారు.రాష్ట్రంలో కేసీఆర్? పాలనపై ప్రజలు విసిగిపోయారని.. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నారని.. నేతలంతా ఐక్యంగా పనిచేస్తే అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జరిగిన ప్రచారం ఒక ఎత్తైతే.. ఇకపై జరిగేది అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రచారాన్ని మరింత సమర్థంగా నిర్వహించేలా ముందుకెళ్లాలని సూచించారు. ఈ నెల 7 నుంచి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో రోజుకు మూడు నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేలపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే బీఆర్?ఎస్? వైఖరిని ఎండగడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను లక్ష్యంగా.. రేవంత్?రెడ్డి విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ తీరుపైన రేవంత్‌రెడ్డి విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తారో వివరిస్తున్నారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు వంటి అంశాలను విస్తృతంగా జనంలోకి తీసుకెళ్తున్నారు.



# డిల్లిలో మళ్లీ పెరిగిన వాయు కాలుష్యం

న్యూఢల్లీ, తెలంగాణ వీణ : ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయుకాలుష్యం నుంచి వర్షం ఉపశమనం కలిగించిందని సంతోషపడేలోపే మళ్లీ కాలుష్యం స్థాయిలు పెరిగాయి. వాయు కాలుష్యాన్ని మరింత పెంచే ప్రమాదకర రసాయనాలతో కూడిన బాణాసంచాపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధించినా సరే.. నగరంలో ఎక్కడికక్కడ టపాసుల విక్రయాలు, కొనుగోళ్లు, వినియోగం యదేచ్ఛగా సాగాయి. ఫలితంగా వాయుకాలుష్యం మళ్లీ పెరిగి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో క్లౌడ్ సీడిరగ్ ద్వారా కృత్రిమ వర్షం కురిపించే యత్నాలను ఢల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. సుప్రీంకోర్టుకు అందజేసిన అఫిడవిట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం, కృత్రిమ వర్షంతో కాలుష్యాన్ని కట్టడి చేయాలని చూస్తోంది. ఢల్లీసహా ఉత్తరాదిన అనేక నగరాలను శీతాకాలంలో తీవ్రమైన వాయుకాలుష్యం వేధిస్తోంది. ప్రకృతిపరంగా ఎదురయ్యే పరిస్థితులకు మానవ తప్పిదాలు తోడై నానాటికీ వాయుకాలుష్యం స్థాయిలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. పంజాబ్, హర్యానా సహా ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ పంట ముగిసిన తర్వాత పంటవ్యర్థాలను తగులబెట్టడం వల్ల పరిస్థితి మరింత జఠిలంగా మారుతోంది. పంటవ్యర్థాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను ఆశ్రయించాలంటూ అటు సుప్రీంకోర్టు, ఇటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి ఆచరణకు నోచుకోవడం లేదు. పంటవ్యర్థాలను కాల్చడం హత్యతో సమానం అంటూ సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసినా సరే.. పరిస్థితిలో ఇప్పటికిప్పుడు మార్పు వచ్చే అవకాశం లేదు. ఇదిలా ఉంటే.. దీపావళి పర్వదినం సందర్భంగా వినియోగించే బాణాసంచా ఢల్లీ గాలిని మరింత విషతుల్యంగా మార్చుతోంది. ఈమధ్య కాలంలో చైనా నుంచి అక్రమమార్గాల్లో దిగుమతి చేసుకుంటున్న టపాసుల్లో అత్యంత ప్రాణాంతక రసాయన మిశ్రమాలున్నాయని అనేక అధ్యయన నివేదికలు తేల్చాయి. ఈ సందర్భంగా తొలుత చైనా టపాసులపై, ఆ తర్వాత కాలుష్యాన్ని వెదజల్లే టపాసులపై న్యాయస్థానం నిషేధం విధిస్తూ వచ్చింది. గ్రీన్ క్రాకర్స్ పేరుతో కాలుష్యాన్ని వెదజల్లని టపాసులకు మినహాయింపునిచ్చింది. ఈ ముసుగులో వ్యాపారుల నుంచి వినియోగదారులు కాలుష్యకారక టపాసులను వినియోగించి కాలుష్యం పెరగడానికి కారణమవుతున్నారు. ఢల్లీలో సూర్యోదయాన్ని సైతం అడ్డుకునేస్థాయిలో వాయుకాలుష్యం, పొగమంచు కలిసిపోయాయి. శీతాకాలంలో పొగమంచు ఏర్పడడం సహజమే. కానీ వాయుకాలుష్యం అందులో కలిసిపోయి 'విజిబిలిటీ'ని సైతం ప్రభావం చేస్తుంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (%జూజదీ%) ఏర్పాటు చేసిన మీటర్ల ప్రకారం ఢల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (%A◌ాI%) మళ్లీ పూర్ క్వాలిటీకి చేరుకుంది. గత ఏడాదితో పోల్చితే ఈసారి బాణాసంచా వినియోగం చాలా వరకు తగ్గినప్పటికీ.. ప్రజలు చాలా చోట్ల టపాసులు కాల్చారు. నగరంలో టపాసుల మోత అర్ధరాత్రి వరకు వినిపించింది. దీంతో ఢల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియల్ పరిధిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (%A◌ాI%) దాదాపు 300కు చేరుకుంది. ఆనంద్ విహార్ వద్ద 296, ఆర్కేపురం వద్ద 290, ఐటీవో వద్ద 263 పాయింట్లు నమోదైంది. అక్టోబర్ నెల నుంచే ఢల్లీలో కాలుష్యం స్థాయిలు పెరుగుతూ వచ్చాయి. పర్టిక్యులేట్ మ్యాటర్ (%◌ా.వీ% 2.5) స్థాయిలు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల కంటే 20 రెట్లు అధికంగా ఉన్నాయి. ఈ కారణంగానే ఢల్లీ పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. కాలుష్యకారక వాహనాలు, భవన నిర్మాణ పనులపై నిషేధం విధించింది. స్మాగ్ గన్లు (నీటిని తుంపరగా మార్చి వెదజల్లే యంత్రాలు) వినియోగిస్తూ వాయుకాలుష్యాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తోంది. వీటితో పాటు 'ఆడ్-ఈవెన్' విధానాన్ని అమలు చేయాలని భావించినప్పటికీ.. ఈ విధానం ద్వారా కాలుష్యం తగ్గినట్టు ఎలాంటి ఆధారాలు లేకపోవడం వల్ల న్యాయస్థానం తప్పుబట్టింది. అయితే వర్షం కాలుష్యాన్ని తగ్గిస్తుంది కాబట్టి కృత్రిమంగా వర్షం కురిపించి వాయు కాలుష్యం స్థాయిలను తగ్గించాలని ఢల్లీ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం సుప్రీంకోర్టును అనుమతితో పాటు.. కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరింది.



# వృద్ధులకూ ప్రత్యేక పరిహారం చెల్లించాల్సిందే

**చట్టప్రకారం పరిగణనలోకి ప్రత్యేక కుటుంబంగా వృద్ధులు**
**మల్లన్నసాగర్ భూసేకరణ వ్యవహారంపై హైకోర్టు విచారణ**



హైదరాబాద్, తెలంగాణ వీణ : మల్లన్నసాగర్ భూసేకరణ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. భూసేకరణ చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం పిటిషనర్లకు పరిహారం చెల్లించకుండా.. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించారని పిటిషనర్ల న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. జీవో 120 ప్రకారం కుటుంబానికి మొత్తం పరిహారం చెల్లించామని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం పునరావాసంలో వృద్ధులకూ ప్రత్యేక పరిహారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించింది. కుటుంబానికి పరిహారం చెల్లించామంటూ.. తమకు ప్యాకేజీ కల్పించకపోవడాన్ని సవాల్ చేస్తూ.. సిద్దిపేట జిల్లా తొగుట మండలం వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్‌కు చెందిన పలువురు వృద్ధులు హైకోర్టులో వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్ విచారణ చేపట్టి ఈ మేరకు తీర్పు వెలువరించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిమిత్తం వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామాలతోపాటు 2,000 ఎకరాలకు పైగా భూములను 2016–19 మధ్య సేకరించారని .. పిటిషనర్ల తరపు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. భూసేకరణ చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం పిటిషనర్లకు పరిహారం చెల్లించకుండా.. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించారని పేర్కొన్నారు. కుమారులకు పరిహారం చెల్లించామన్న కారణంగా వృద్ధులైన వితంతువులు, భార్య చనిపోయినవారికి చెల్లించడం లేదని ధర్మాసనానికి వివరించారు. ఇల్లు ఉన్న వృద్ధులకు భూసేకరణలో భాగంగా రిహారం వారిపేరుతోనే చెల్లించారని హైకోర్టుకు.. పిటిషనర్ల తరపు న్యాయవాది తెలిపారు. పునరావాస ప్యాకేజీ కింద మాత్రం వారిని మినహాయించి కుమారుల పేరుతో ఇచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం జీవో 120 కింద రూ.7.5 లక్షలతోపాటు ఇళ్లు మంజూరు చేసిందని ధర్మాసనానికి వివరించారు. కాగా ఎక్కువ మంది 65 ఏళ్లకు పైబడిన వితంతువులు, భార్యను కోల్పోయిన వారు ఉన్నారని.. తమకు ఇళ్లు లేక కుమారులు, బంధువుల ఇండ్లలో నివాసం ఉండాల్సి వస్తోందని అన్నారు. కొందరికి మాత్రమే సొంత ఇళ్లుండగా.. ఉన్నాయని, వాటిని భూసేకరణలో భాగంగా తీసుకున్నారని.. యాజమాన్యం, కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నారన్న దానితో సంబంధం లేకుండా చట్టప్రకారం పునరావాస బాధితులుగా గుర్తించి పరిహారం చెల్లించాల్సి ఉందని న్యాయస్థానానికి తెలియజేశారు. జీవో 120 ప్రకారం కుటుంబానికి మొత్తం పరిహారం చెల్లించామని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎ.సంజీవ్‌కుమార్.. హైకోర్టుకు వివరించారు . కుటుంబం అంగీకారంతోనే పునరావాస ప్యాకేజీ కల్పించినట్లు పేర్కొన్నారు. అలా వద్దనుకుంటే 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని న్యాయస్థానానికి తెలిపారు. కుటుంబానికి 250 గజాల్లో డబుల్ బెడ్ రూం ఇంటితోపాటు రూ.7.5 లక్షలు ఇచ్చామని ధర్మాసనానికి చెప్పారు. కేంద్ర చట్టం ప్రకారం పరిహారం 100 గజాల్లో సింగిల్ బెడ్‌రూం ఇళ్లు, రూ.6.50 లక్షలు మాత్రమే ఉంటుందని ఎ.సంజీవ్‌కుమార్.. న్యాయస్థానానికి తెలిపారు. ఒంటరిగా ఉన్న వృద్ధులకు ప్యాకేజీ చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలను విన్న న్యాయమూర్తి చట్టప్రకారం వృద్ధులకు ప్రత్యేకంగా పునరావాస ప్యాకేజీ కింద పరిహారం అందజేయాలని ఆదేశిస్తూ తీర్పు వెల్లడిరచారు.



# కేరళ ఆర్థిక సంక్షోభంపై పరస్పర ఆరోపణలు

మీరంటే మీరేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విమర్శలు
కేరళ, తెలంగాణ వీణ : కేరళ ఆర్థిక సంక్షోభానికి కారణం మీరంటే మీరేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వమే కారణమని.. ప్రభుత్వం వృథా ఖర్చులు చేస్తుందని కేంద్ర ప్రభుత్వం ఆరోపించింది. మరోవైపు రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి కేంద్ర విధానాలే కారణమని కేరళ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఈ అంశంపై కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి మురళీధరన్ స్పందిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మూరు?డిలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం విడుదల చేయని నిధులకు సంబంధించి సీఎం, రాష్ట్ర ఆర్థిక మంత్రి కేఎన్ బాలగోపాల్ ఎప్పుడూ వేర్వేరుగా లెక్కలు చెబుతున్నారని మురళీధరన్ పేర్కొన్నారు.ఆర్థిక విషయాల్లో కేరళతో పాటు ఇతర ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపిస్తూ కేరళ ఆర్థిక మంత్రి బాలగోపాల్ చేసిన ప్రకటనపై విదేశాంగ శాఖ సహాయ మంత్రి స్పందించారు. కేరళ సీఎం దేశ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా అవగాహన కలిగి ఉండాలని మురళీధరన్ చెప్పారు. కేరళ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగిన మురళీధరన్.. సంక్షేమ పింఛన్లలో కేంద్రం వాటాతో సహా పలు కేటాయింపులు, గ్రాంట్లు ఇప్పటికే కేరళకు ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉంటే తదుపరి విడత సంక్షేమ పింఛన్ కోసం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. మూలధన పెట్టుబడుల కోసం రూ.1,925 కోట్లు.. రాష్ట్రం తప్పనిసరి సమ్మతి నివేదికను సమర్పించనందున ఇవ్వలేదని మురళీధరన్ తెలిపారు. కాగ్ నివేదిక ప్రకారం.. కేరళ రూ. 7,000 కోట్లకు పైగా పన్నులు వసూలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. అంతకుముందు.. కేరళ ఆర్థిక మంత్రి బాలగోపాల్ కేంద్రంపై ఆరోపణలు చేశారు. ఆర్థిక విషయాల్లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ సహా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని బాలగోపాల్ అన్నారు. ఈ వివక్షతో కేరళ ఎక్కువగా నష్టపోతోందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయపరమైన పరిష్కారాలను ఆలోచించాలని తెలిపారు.

# సినిమా థియేటర్‌లో బాణాసంచా పేల్చిన ఆకతాయిలు



నాసిక్, తెలంగాణ వీణ : సల్మాన్ ఖాన్ లేటెస్ట్ మువీ 'టైగర్ 3' దీపావళి సందర్భంగా నవంబర్ 12వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అన్ని థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. యశ్‌రాజ్ టిక్ యూనివర్స్‌లో భాగంగా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ ను తెరకెక్కించారు. సల్లూ భాయ్ అభిమానులందరూ ఆయా థియేటర్ల వద్ద సందడి చేశారు. ఈ క్రమంలో విడుదల సందర్భంగా పలు చోట్ల సల్మాన్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా మాలెగావ్‌లోని మోహన్ థియేటర్‌లో కొంతమంది అభిమానులు బాణా సంచా పేల్చి హంగామా సృష్టించారు. సల్మాన్ ఎంట్రీ సమయంలో థియేటర్‌లో పెద్ద ఎత్తున టపాసులు కాల్చారు. ఈ అనూహ్య సంఘటనతో దిగ్భ్రాంతి చెందిన ప్రేక్షకులు థియేటర్‌లో భయాందోళనలతో పరుగులు తీశారు. టపాసులు తమపై ఎక్కడ పడతాయోనన్న ప్రాణభయంతో కుర్చీలు దూకుతూ పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభిమానానికి కూడా హద్దు ఉండాలి. ప్రేక్షకులకు, థియేటర్ యాజమాన్యానికి ఇబ్బందులు కలిగించే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై మోహన్ థియేటర్‌పై చావాని పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 112 కింద కేసు నమోదైంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇక తాజా ఘటనపై సల్మాన్ ఖాన్ స్పందిస్తూ సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశారు. 'టైగర్ 3' స్క్రీనింగ్‌లో టపాసులు కాల్చారనే విన్నాను. ఇలాంటి ఘటనలకు పాల్పడటం ప్రమాదకరం. ఇతరులకు ఇబ్బంది కలుగ చేసే ఇలాంటి పనులు చేయకుండా ని ఎంజాయ్ చేద్దామంటూ' సల్మాన్ ట్వీట్ చేశారు. కాగా సల్మాన్ ఖాన్ 'టైగర్ 3' నవంబర్ 12న భాషల్లో విడుదలైంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మొదటి రోజు 44 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసింది. ఆదివారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మువీ స్క్రీనింగ్ సమయంలో ఒక్క మాలేగావ్‌లోనే కాకుండా దేశ వ్యాప్తంగా అనేక థియేటర్లలో సల్మాన్ అభిమానులు పటాకులు పేల్చి హల్‌చల్ చేశారు. ఇక దర్శకుడు మనీష్ శర్మ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మువీలో సల్మాన్ ఖాన్ , కత్రినా కైఫ్, ఇమ్రాన్ హష్మీ, రేవతి, సిమ్రాన్, రిద్ధి డోగ్రా, విశాల్ జెత్వా, కుముద్ మిశ్రా, రణ్‌వీర్ షోరే, అమీర్ బషీర్ ప్రధానపాత్రల్లో నటించారు. ఇది 2017లో వచ్చిన 'టైగర్ జిందా హై'కి సీక్వెల్.

# హైదరాబాద్‌లో మరోసారి ఐటీ దాడుల కలకలం

**పలు ఫార్మా కంపెనీ డైరెక్టర్ల ఇళ్లల్లో సోదాలు!**
**నగరవ్యాప్తంగా 10బృందాలుగా విడిపోయి సోదాలు**



హైదరాబాద్,తెలంగాణ వీణ : హైదరాబాద్?లో కొన్ని రోజులుగా ఐటీ సోదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవలే కాంగ్రెస్ నాయకుల ఇళ్లల్లో ఐటీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా నగరంలోని పలుచోట్ల మరోసారి ఐటీ దాడుల కలకలం రేగింది. 10 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు ఓ ప్రముఖ ఫార్మా కంపెనీ డైరెక్టర్ల ఇళ్లు, కార్యాలయాలు, సిబ్బంది నివాసాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్?సీపురంలోని నాగులపల్లి, అమీన్?పూర్?లోని పటేల్?గూడలో అధికారులు సోదాలు చేస్తున్నారు. గచ్చిబౌలిలోని మైహోమ్? భుజాలో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఫార్మా కంపెనీ డైరెక్టర్లు బ్యాంకు వివరాలు, ఆర్థిక లావాదేవీలపై ఆరా తీస్తున్నారు.

# చైనా యాప్ టిక్‌టాక్‌కు మరో షాక్

**నేపాల్ లో టిక్ టాక్‌ను నిషేధిస్తున్నట్టు ప్రకటన**

నేపాల్, తెలంగాణ వీణ : చైనా యాప్ టిక్‌టాక్‌కు మరో షాక్ తగిలింది. టిక్‌టాక్‌ను తమ దేశంలో నిషేధిస్తున్నట్టు తాజాగా మన పొరుగు దేశం నేపాల్ ప్రకటించింది. ఈ మేరకు నేపాల్ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టుగా ప్రభుత్వ అధికార ప్రతినిధి, ఐటీ, కమ్యూనికేషన్ మంత్రి రేఖా శర్మ సోమవారం తెలిపారు. అయితే ఈ నిర్ణయం ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందనే దాని మీద ఇంకా స్పష్టత లేదని ఆమె పేర్కొన్నారు. అయితే సాంకేతిక సన్నాహాలు పూర్తయిన తర్వాతే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ యాప్ వల్ల సమాజంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్న కారణంతోనే నేపాల్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్ సహా చాలా దేశాలు టిక్‌టాక్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో నేపాల్ చేరడం గమనార్హం. ఎందుకంటే నేపాల్, చైనాల మధ్య వ్యూహాత్మక సాన్నిహిత్యం పెరుగుతున్న తరుణంలో నేపాల్ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది. భావప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అయినప్పటికీ, సమాజంలోని పెద్ద వర్గంలో ద్వేషపూరిత ప్రసంగాల ధోరణిని టిక్‌టాక్ ప్రోత్సహిస్తోందని నేడు జరిగిన కేబినెట్ మీటింగ్‌లో నేపాల్ ప్రభుత్వం విమర్శించింది. గత నాలుగేళ్లలో నేపాల్‌లో టిక్‌టాక్ కారణంగా 1647 సైబర్ నేరాలు నమోదయ్యాయని, నేపాల్ పోలీస్ సైబర్ బ్యూరో, హోం మంత్రిత్వ శాఖ, టిక్‌టాక్ ప్రతినిధులు గత వారం ప్రారంభంలో ఈ అంశంపై చర్చించారు. నేపాల్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం 'సోషల్ నెట్‌వర్కింగ్ ఆపరేషన్‌పై దిశలు 2023' చట్టాన్ని ప్రవేశపెట్టిన కొద్ది రోజుల్లోనే అమలులోకి వస్తుంది. కొత్త నిబంధన ప్రకారం.. నేపాల్‌లో పనిచేసే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు దేశంలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాలి. ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), టిక్‌టాక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా సైట్‌లు నేపాల్‌లో తమ కాంటాక్ట్ కార్యాలయాలను తప్పనిసరిగా తెరవాలి. ఈ విషయమై గురువారం నేపాల్ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. నేపాల్‌లో కంపెనీల ప్రతినిధులు గైర్హాజరు కావడం వల్ల తమ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం అధికారులకు కష్టమైందనే ఫిర్యాదులు పెరుగుతుండటంతో ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.







ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు అల్పబుద్ధి...

# రోహిత్ ను కాదని కోహ్లీకి డ్రీమ్ టీమ్ కెప్టెన్సీ

- టీమ్ ఆఫ్ ద వరల్డ్ కప్ ను ప్రకటించిన ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు
- రోహిత్ శర్మకు దక్కని స్థానం
- రోహిత్ కంటే తక్కువ పరుగులు చేసిన వారికి స్థానం
- టీమిండియా స్ఫూర్తిని దెబ్బతీసేందు కేనంటూ అభిమానుల ఆగ్రహం

ఐసీసీ వన్డే వరల్డ్ కప్ లో టీమిండియా సాధించిన విజయాలన్నీ ఎంతో సాధికారికంగా సాధించినవే. ప్రతి మ్యాచ్ లోనూ బ్యాట్స్ మెన్, బౌలర్లు తమ వంతు పాత్రను సమర్థంగా పోషిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు.
ముఖ్యంగా, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. తాను రాణిస్తూ, ముందుండి అందరినీ ఒక్క తాటిపై నడిపిస్తూ టీమిండియాను టోర్నీ లీగ్ దశలో అజేయంగా నిలిపాడు. తన ట్రేడ్ మార్క్ స్ట్రోక్ ప్లేతో ప్రత్యర్థి బౌలర్ల లయను ఆరంభం లోనే దెబ్బతీస్తూ మిగతా బ్యాట్స్ మెన్ కు మార్గం సుగమం చేస్తుండడం ఈ టోర్నీలో చూశాం. హిట్ మ్యాన్ తన బిరుదును సార్థకం చేసుకుంటూ మొత్తం 9 ఇన్నింగ్స్ లలో 503 పరుగులు చేశాడు.
ఇన్ని ఘనతలు ఇలా కళ్ల ముందు కనిపిస్తుంటే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఎంతటి అల్పబుద్ధి ప్రదర్శించిందో చూడండి. ఈ వరల్డ్ కప్ లీగ్ మ్యాచ్ లలో ప్రదర్శన ఆధారంగా తన డ్రీమ్ టీమ్ ను ప్రకటించింది. ఇందులో రోహిత్ శర్మను కాదని విరాట్ కోహ్లీని కెప్టెన్ గా ఎంపిక చేసింది. గతంలో కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా ఏ ఐసీసీ టోర్నీలోనూ టైటిల్ గెలవలేకపోయింది. పైగా కోహ్లీ కెప్టెన్సీ కూడా కోల్పోయాడు. ఈ విషయం తెలిసి కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కోహ్లీని వరల్డ్ కప్–2023 టీమ్ కెప్టెన్ గా పేర్కొంది. దీనిపై భారత క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ఇది కచ్చితంగా ఆసీస్ బోర్డు దుష్ట బుద్ధికి నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీమిండియా వరుసగా విజయాలు సాధిస్తుండడంతో జట్టులో స్ఫూర్తిని దెబ్బతీసేందుకు కుట్ర పన్నిందంటూ ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా, రోహిత్ శర్మను మానసికంగా దెబ్బతీసి, తద్వారా తమ జట్టుకు లబ్ది చేకూర్చడమే ఆసీస్ క్రికెట్ బోర్డు ఉద్దేశంలా ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.
ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఈ డ్రీమ్ టీమ్ లో డేవిడ్ వార్నర్ కు కూడా ఓపెనర్ కోటాలో స్థానం కల్పించింది. వార్నర్ (499) రోహిత్ శర్మ కంటే తక్కువ పరుగులు చేసినప్పటికీ అతడికి స్థానం ఇవ్వడం గమనార్హం. సఫారీ ఆటగాడు ఐడెన్ మార్క్రమ్ కూడా రోహిత్ కంటే తక్కువ పరుగులే చేసినా అతడికి కూడా స్థానం కల్పించారు. కనీసం రోహిత్ ను 12వ ఆటగాడిగా కూడా పరిగణనలోకి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో, ఆసీస్ క్రికెట్ బోర్డు వైఖరిపై అనుమానాలకు తావిచ్చేలా ఉందని అభిమానులు అంటున్నారు.

టీమిండియాపై మైండ్

# గేమ్ షురూ చేసిన న్యూజిలాండ్

వరల్డ్ కప్ లో ఈ నెల 15న తొలి సెమీఫైనల్లోటీమిండియాతో న్యూజిలాండ్ ఢీన్యూజిలాండ్ ను ఎదుర్కోవడం టీమిండియాను ఒత్తిడికి గురిచేస్తుందన్న రాస్ టేలర్గత వరల్డ్ కప్ ను ప్రస్తావించిన కివీస్ మాజీ ఆటగాడువరల్డ్ కప్ లో ఈ నెల 15న టీమిండియా, న్యూజిలాండ్ సెమీస్ లో తలపడుతున్నాయి. గత వరల్డ్ కప్ లో టీమిండియా ఓడింది న్యూజిలాండ్ తిలోనే. కానీ ఈసారి రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా తన ప్రత్యర్థి న్యూజిలాండ్ కంటే ఎన్నో రెట్లు మెరుగ్గా ఉంది. ఈ టోర్నీలో న్యూజిలాండ్ నాలుగో స్థానంతో సెమీస్ చేరడంలో ఒకరకంగా అదృష్టం కూడా కలిసొచ్చింది. ఇదిలా వుంటే... మరో రెండ్రోజుల్లో సెమీస్ జరగాల్సి ఉండగా... న్యూజిలాండ్ మానసిక యుద్ధానికి తెరలేపింది.
సెమీఫైనల్ మ్యాచ్ లో న్యూజిలాండ్ ను ఎదుర్కోవాల్సి రావడం టీమిండియాను ఒత్తిడికి గురిచేస్తుంటుందని కివీస్ మాజీ ఆటగాడు రాస్ టేలర్ అన్నాడు. 2019 వరల్డ్ కప్ లో కూడా టీమిండియా ఇలాగే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంతో సెమీస్ చేరిందని, కానీ చివరికి న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయిందని తెలిపాడు. గత వరల్డ్ కప్ లో కూడా న్యూజిలాండ్ కాస్త కష్టపడి సెమీస్ చేరిందని రాస్ టేలర్ వివరించాడు.
ఈసారి టీమిండియా మరింత పెద్ద ఫేవరెట్ టీమ్ గా బరిలో ఉందని, కాబట్టి టీమిండియాపైనే ఒత్తిడి ఉంటుందని పేర్కొన్నాడు. న్యూజిలాండ్ కు పోయేదేమీ లేదని, న్యూజిలాండ్ ఎప్పుడు ఆడినా, ఎక్కడ ఆడినా ప్రమాదకరమైన జట్టేనని హెచ్చరించాడు. టీమిండియా ఎక్కడైనా ఒత్తిడికి గురవుతున్నట్టు కనిపించిందంటే అక్కడ న్యూజిలాండ్ జట్టు ఆడుతోందని అర్థం అని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. ఇక, సెమీస్ లో న్యూజిలాండ్ ఎలా ఆడాలో కూడా రాస్ టేలర్ చెబుతున్నాడు. ఆరంభంలోనే వికెట్లు తీస్తే టీమిండియా మిడిలార్డర్ పై తీవ్రమైన ఒత్తిడి నెలకొంటుందని సెలవిచ్చాడు. మొదటి 10 ఓవర్లలో రెండు మూడు వికెట్లు తీస్తే టీమిండియాను నియంత్రించవచ్చని అన్నాడు. ఎందుకంటే టీమిండియాలో మొదటి ముగ్గురు అద్భుతంగా ఆడుతున్నారని తెలిపాడు.



కివీస్ తో సెమీస్ కోసం ముంబయి చేరుకున్న

# టీమిండియా ఆటగాళ్లు

వరల్డ్ కప్ తొలి సెమీస్ లో టీమిండియా × న్యూజిలాండ్ముంబయిలో వాంఖెడే స్టేడియంలో మ్యాచ్ఈ నెల 15న సెమీస్ సమరంవరల్డ్ కప్ లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టీమిండియా సెమీఫైనల్ చేరుకోవడం తెలిసిందే. ఈ నెల 15న జరిగే తొలి సెమీఫైనల్లో రోహిత్ సేన న్యూజిలాండ్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ కు ముంబయిలోని వాంఖెడే స్టేడియం వేదికగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో, టీమిండియా నేడు ముంబయి చేరుకుంది. ఆటగాళ్లు విమానాశ్రయం నుంచి నేరుగా ప్రత్యేక బస్సులో తమకు కేటాయించిన హోటల్ కు వెళ్లిపోయారు.
ఈ మెగా టోర్నీ లీగ్ దశలో టీమిండియా రికార్డు స్థాయిలో మొత్తం 9 మ్యాచ్ ల్లో గెలిచింది. తద్వారా 18 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. న్యూజిలాండ్ 9 మ్యాచ్ లలో 5 విజయాలు నమోదు చేసింది. తద్వారా నాలుగో స్థానంలో నిలిచి సెమీస్ బెర్తు దక్కించుకుంది.
వరల్డ్ కప్ టోర్నీ లీగ్ దశలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీస్ లో ఆడతాయి. అగ్రస్థానంలో నిలిచిన జట్టు నాలుగో స్థానంలో నిలిచిన జట్టుతో... రెండో స్థానంలో నిలిచిన జట్టు మూడో స్థానంలో ఉన్న జట్టుతో సెమీస్ మ్యాచ్ లు ఆడతాయి. ఈ నెల 16న జరిగే రెండో సెమీఫైనల్లో దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా తలపడనున్నాయి.



# ఫ్యాన్స్‌కి సల్మాన్ రిక్వెస్ట్!

ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురు చూసిన టైగర్ 3 సినిమా దీపావళి పండుగ సందర్భంగా థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజ్ అయ్యింది. ఈ సినిమాకి ఆడియెన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. డే 1 మంచి వసూళ్లను కొల్లగొట్టింది ఈ సినిమా. సల్మాన్ ఖాన్ కెరీర్ లోనే డే 1 ఆల్ టైమ్ రికార్డు ను క్రియేట్ చేయడం జరిగింది. అయితే థియేటర్లలో పలు చోట్ల బాణసంచా కాలుస్తూ సెలబ్రేట్ చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని వీడియో లు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.వీటిపై హీరో సల్మాన్ ఖాన్ స్పందించారు. టైగర్ 3 ను ప్రదర్శించే సమయంలో థియేటర్లలో బాణసంచా కాల్చడం గురించి నేను వింటున్నాను. ఇది ప్రమాదకరం. మనల్ని, ఇతరులను రిస్క్‌లో పెట్టకుండా సినిమాను ఎంజాయ్ చేద్దాం. సురక్షితంగా ఉండండి అంటూ రిక్వెస్ట్ చేశారు సల్మాన్. ఈ పోస్ట్ వైరల్ గా మారుతోంది.మనీష్ శర్మ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ లో కత్రీనా కైఫ్ హీరోయిన్ గా నటించగా, ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో నటించారు. షారుఖ్ ఖాన్ గెస్ట్ రోల్ లో ఆకట్టుకున్నారు.




# ఓటిటి పార్ట్నర్‌ని లాక్ చేసుకున్న "జపాన్"




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ హీరోగా అను ఎమ్మానుయేల్ హీరోయిన్ గా దర్శకుడు రాజు మురుగన్ తెరకెక్కించిన లేటెస్ట్ చిత్రం "జపాన్". మరి ఈ దీపావళి కానుకగా రిలీజ్ కి తీసుకొచ్చిన చిత్రమే ఇది. మరి ఒరిజినల్ తమిళ్ తో పాటుగా తెలుగులో కూడా మంచి బజ్ అండ్ ప్రమోషన్స్ నడుమ రిలీజ్ కి తీసుకురాగా ఈ చిత్రం అయితే డీసెంట్ బుకింగ్స్ తో తెలుగు స్టేట్స్ లో మరియు తమిళ నాట థియేటర్స్ లోకి వచ్చిన ఈ చిత్రం పోస్ట్ థియేట్రికల్ హక్కులు కోసం క్లారిటీ వచ్చింది.ఇక ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అయితే ప్రముఖ దిగ్గజ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్ వారు అయితే సొంతం చేసుకున్నారు. దీనితో ఈ చిత్రం పోస్ట్ థియేట్రికల్ ఇందులో రిలీజ్ కానుంది అని చెప్పాలి. మరి ఈ చిత్రంలో సునీల్, కె ఎస్ రవికుమార్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించగా ఇక ఈ చిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందించగా డ్రీం వారియర్ పిక్చర్స్ వారు నిర్మాణం వహించారు.




'ఈటీవీ విన్' లో స్ట్రీమింగ్ కి వచ్చేసిన

# క్రేజీ రైడ్ "బాయ్స్ హాస్టల్"

రీసెంట్ గా కన్నడ సినిమా దగ్గర సూపర్ హిట్ అయ్యి తెలుగులో డబ్ అయ్యాక కూడా మంచి సక్సెస్ ని అందుకున్న చిత్రాల్లో దర్శకుడు నితిన్ కృష్ణ మూర్తి తెరకెక్కించిన ఈ చిత్రంలో చాలా మంది కొత్త నటీనటులు నటించగా స్టార్ నటుడు రిషబ్ శెట్టి శెట్టి కూడా ఈ చిత్రంలో ఇంట్రెస్టింగ్ క్యామియో చేసాడు. ఇక తెలుగులో అయితే తరుణ్ భాస్కర్, రష్మీ గౌతమ్ లాంటి వాళ్ళు నటించిన ఒక క్రేజీ రైడ్ చిత్రం "బాయ్స్ హాస్టల్" కూడా ఒకటి.మరి ఈ చిత్రం తెలుగులో కూడా మంచి అందుకోగా ఈ సినిమా ఓటిటి డెబ్యూ కోసం చూసినవాళ్ళకి అయితే ఇప్పుడు ఫైనల్ గా గుడ్ న్యూస్ వచ్చేసింది. మరి ఈ చిత్రంని స్ట్రీమింగ్ యాప్స్ లో ఒకటైన ఈటీవీ విన్ వారు సొంతం చేసుకోగా అందులో అయితే తెలుగు వెర్షన్ ఇప్పుడు అధికారికంగా స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి ఈ చిత్రాన్ని చూడాలి అనుకునేవారు డెఫినెట్ గా ఇప్పుడు ఈటీవీ విన్ యాప్ లో చూసి ఎంజాయ్ చేయవచ్చు.

# సాలిడ్ వసూళ్లతో దూసుకు పోతున్న "మా ఊరి పొలిమర 2"

సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, బాలదిత్య, చిత్రం శ్రీను, రవి వర్మ, రాకెందు మౌళి, సాహితీ దాసరి కీలక పాత్రల్లో, డైరెక్టర్ అనిల్ విశ్వనాథ రచన, దర్శకత్వం లో తెరకెక్కిన హారర్ మూవీ మా ఊరి పొలిమేర 2. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లతో దూసుకు పోతుంది. ఈ చిత్రం 20 కోట్ల రూపాయల వసూళ్ల వైపు అడుగులు వేస్తోంది. ఇదే విషయాన్ని మేకర్స్ సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు.ఈ చిత్రం ఇప్పటికే బ్రేక్ ఈవెన్ ను సాధించి, ప్రాఫిట్స్ లోకి అడుగు పెట్టింది. బ్లాక్ బస్టర్ దిశగా అడుగులు వేస్తోంది. ఈ చిత్రం 2021 లో వచ్చిన మా ఊరి పొలిమేర కి సీక్వెల్. ఈ చిత్రం లాంగ్ రన్ లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.





# కేసీఆర్ మతి తప్పి మాట్లాడుతుండో మందేసి మాట్లాడుతుండో





వికరాబాద్, తెలంగాణ వీణ : మతి తప్పి మాట్లాడుతుండో మందేసి మాట్లాడుతుండో తెలియదు అని కేసీఆర్ పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ వస్తే కరెంటు, రైతు బంధు రాదని కేసీఆర్ అంటుండు ఉచిత కరెంటు తెచ్చి రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన అన్నారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దౌల్తాబాద్, మద్దూర్, గుండుమాల్, కోస్గిలలో నిర్వహించిన ప్రచార సభల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మీరు పెంచిన మొక్క వృక్షమై పీసీసీ అధ్య క్షుడిగా రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉండే స్థాయికి చేరిందన్నారు. "సిద్దిపేట నుంచి ఒకడు, సిరిసిల్ల నుంచి ఇంకొకడు గజ్వేల్ నుంచి మరొకడు కొడంగల్ కు గొడ్డలి తీసుకుని బయలుదేరారు..తండ్రీ కొడుకులు, అల్లుడు, వాళ్ల చెంచాలు ఈ చెట్టును అడ్డు తొలగించుకోవాలని కుట్ర చేస్తున్నారు వాళ్ల మోచేతి నీళ్లు తాగిన వాళ్లు ఈ కుట్రలో భాగ స్వాములై సహకరిస్తున్నారు. మీరు పెంచిన చెట్టును ఎవడో గొడ్డళ్లు తీసుకుని నరకాలని చూస్తుంటే మీకు పౌరుషం లేదా?" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్న కేసీఆర్ ఐదేళ్లలో కొడంగల్ కు చేసిందేంటి. బస్టాండు , సబ్ స్టేషన్, కాలేజీ, ఇక్కడ ఛత్రపతి శివాజీ విగ్రహం పెట్టించింది నేను కాదా? ఇంటికొచ్చి ఏదైనా అడిగితే.. ఎవరైనా సాయం కోరి వస్తే ఏనాడైనా కాదన్ననా? ఏరోజైనా ఎవరి దగ్గర నుంచైనా ఒక్క రూపాయి అడిగానా? గౌడ సోదరులకు, ముది రాజులకు, దళిత బిడ్డల అభివృద్ధికి నేను కృషి చేసింది నిజం కాదా? మైనారిటీలకు కమ్యూనిటీ భవనం కట్టించింది నేను కాదా? మార్కెట్ యార్డు కట్టించింది, అభివృద్ధి చేయించింది నేను నేను కాదా? నియోజకవర్గానికి ట్రాన్స్ఫార్మర్స్ తెచ్చి అగ్గిపెట్టెల్లా పంచింది నేను కాదా??పదేళ్లు నేను ఎమ్మెల్యేగా ఉండగా ఇవన్నీ చేసింది నిజం కాదా?" అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇవేవీ చేయకపోగా కొడంగల్ ను రెండు ముక్కలు చేసి కుక్కలు చించిన విస్తరి చేశారు. అలాంటి కేసీఆర్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి కొడంగల్ ఆత్మగౌరవాన్ని ఒక ఫుల్ బాటిల్ కో, ఐదు వేలకో తాకట్టు పెట్టకండని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కానీ కేసీఆర్ మాటలు నమ్మి గత ఎన్నికల్లో మీరు బీఆరెస్ కు ఓటు వేసి గెలిపించారు.. బీఆరెస్ హయాంలో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు రాలే, రైల్వే లైన్ రాలే,డిగ్రీ కాలేజీ రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. "కొడంగల్ నియోజకవర్గానికి రెండేళ్లలో కృష్ణా జలాలు తెస్తామని సీం కేసీఆర్ చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో లక్షన్నర ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. ఈ ఐదేళ్లలో కొడంగల్ నియోజకవర్గానికి కృష్ణా జలాలు వచ్చాయా? కొడంగల్, మద్దూరుకు రైల్వే లైన్లు వచ్చాయా? డబుల్ బెడ్రూమ్ ఇళ్లు మంజూరు చేశారా?'' అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఈ పదేళ్లలో ఎంత మందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చిందో మీరు ఆలోచించాలన్నారు. పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇవ్వలేదు కానీ కేసీఆర్ ఆయన కుటుంబస భ్యులు గడీల్లాంటి పెద్ద బంగాళాలు, ఫామ్ హౌస్ లు నిర్మించుకున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ సీఎం అయ్యాక పాలమూరు ప్రజలను నిండా ముంచారు..కేసీఆర్ ను సీఎం చేయడమే నేరమా అని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మద్దూర్ లో డిగ్రీ కాలేజీ, వందపడకల ఆసుపత్రి, స్టేడియం నిర్మించే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల రెండేళ్లలో పూర్తి చేసి ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు రేవంత్ రెడ్డి. నా ఒత్తిడి, నా పోరాటంతోనే గుండుమాల్ మండల కేంద్రం అయిందన్నారు. ఏమీ చేయని.. ఏమీ తేలేని బీఆరెస్ వాళ్లు సిగ్గులేకుండా వచ్చి ఓట్లు అడుగుతున్నారు డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాలు, కాలేజీలు తెస్తామని బీఆర్ఎస్ నేతలు చెప్పిండ్రు.. పదేళ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చని నేతలు మళ్ళీ గెలిపించాలని మిమ్మల్ని అడుగుతున్నారు.. బీఆర్ఎస్ నేతలు నీళ్లు తేలేదు కానీ బెల్ట్ షాపులు తెచ్చారని విమర్శించారు. ఇక్కడ కట్టిన బడి, గుడి, తాగునీరు నేను తీసుకొచ్చినవే అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి లంబాడీ సోదరుల ఆత్మగౌరవం నిలబెట్టింది కాంగ్రెస్ పార్టీ. అధికారంలో ఉన్నప్పుడు లంబాడాలకు భూములు పంచింది కూడా కాంగ్రెస్ పార్టీనే రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆరెస్ ను బొంద పెట్టి... ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామన్నారు రేవంత్ రెడ్డి. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ప్రతీ నెలా రూ.2500 అందిస్తాం.. రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15 వేలు అందిస్తాం.. రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12 వేలు అందిస్తాం.. ఇల్లు లేని పేదలు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందిస్తాం.. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తాం.. చేయూత పథకం ద్వారా రూ.4 వేలు పెన్షన్ అందిస్తామన్నారు రేవంత్ రెడ్డి.








# ముచ్చటగా మూడోసారి తెలంగాణలో గులాబీ జెండా ఎగరనుంది

హైదరాబాద్, తెలంగాణ వీణ : ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు ఇప్పటికే కేసీఆర్ కు అండగా నిలవాలనే నిర్ణయానికి వచ్చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు ఎంత స్థితప్రజ్ఞత కలవారో తెలుసునని, అది గతంలో రెండుసార్లు ఎన్నికల్లో రుజువు కూడా అయ్యిందన్నారు.కొనసాగుతున్న అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే అది బీఆరెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో, ఏం చేయగలదో, అంతా ప్రజలకు తెలుసుని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంకలనం చేసిన, కేసీఆర్ విశ్లేషణ ''కాంగ్రెస్ చేసిందేంది?'' అనే పుస్తకాన్ని సోమవారం ప్రగతి భవన్ క్యాంపు ఆఫీసులో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ఏం వెలగబెట్టిందో ఈ పుస్తకం బయటపెట్టిందన్నారు. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ వల్ల కాదన్నారు. డిసెంబరు 3వ తేదీన తెలంగాణ అంతా పింక్ మయం కాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వానికి ఆత్మలాంటిదని, తెలంగాణకు కేసీఆర్ ప్రాణమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న తెలంగాణ పునర్నిర్మాణధారి కేసీఆర్ ను ప్రజలు గెలిపించుకుంటారని పేర్కొన్నారు. తెలంగాణను ధ్వంసం చేసెందెవరో? తెలంగాణను పునర్నిర్మిస్తుందెవరో తెలంగాణ మట్టికి తెలుసునన్నారు. కాంగ్రెస్ ఎన్ని టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలను ప్రదర్శించినా, ఈ గోల్ మాల్ కాంగ్రెసును ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ కన్నీళ్ళను తుడిచి బీడు భూములపై గంగమ్మను ప్రవహింపచేస్తున్న కేసీఆర్ ను తెలంగాణ తన గుండెల్లో దాచుకుంటుందన్నారు. చెరువుల్ని చంపి, అడవుల్ని ధ్వంసం చేసి, ప్రగతి నిరోధకంగా మారి, గ్రామస్వరాజ్యాలను నిర్వీర్యం చేసి 60 ఏళ్ళు తెలంగాణను నిస్తేజంగా మార్చిన కాంగ్రెస్ అసలు రంగు ప్రజలకు బాగా తెలుసునని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు పన్నినా 30 వ తేదీన బ్యాలెట్ బాక్సుల్లో బీఆర్ఎస్ విజయం పదిలమన్నారు. తెలంగాణను చీకట్లలో ముంచిన కాంగ్రెస్ ను, తెలంగాణను వలవలా ఏడ్పించిన కాంగ్రెసును ప్రజలు తిప్పికొడతారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఎండిన భూములు, రాష్ట్రం నుంచి లక్షల సంఖ్యలో వలసలు కొనసాగాయని, బీఆర్ఎస్ పాలన పసిడి పంటల తెలంగాణగా వర్ధిల్లుతుందన్నారు. కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణ మొత్తం సంక్షోభంలో కూరుకుపోగా బీఆర్ఎస్ అధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మించబడుతూ దేశానికే మోడల్ గా మారిందన్నారు. కాంగ్రెసు వ్యవహారాన్ని కళ్ళకు కట్టినట్లుగా పుస్తకాన్ని వెలువరించిన జూలూరు గౌరీశంకర్ ను కేటీఆర్ అభినందించారు. ఈ పుస్తకం కాంగ్రెస్ అసలు రూపాన్ని బయటపెడుతుందని ఆయన అన్నారు.

**విశ్వకర్మలకు అండగా నిలుస్తాం**

రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా విశ్వకర్మల చేతివృత్తులను ఆధునీకరించి వారి నైపుణ్యాలను విశ్వవ్యాప్తం చేస్తామని కేటీఆర్ అన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజం 60 ఏళ్ళుగా ఎదుర్కొంటున్న సమస్యలను గత ఏలికలు విస్మరించారన్నారు. వాటినన్నింటినీ కేసీఆర్ మాత్రమే సమర్ధవంతంగా పరిష్కరిస్తారన్నారు. విశ్వకర్మీయుల ఉత్పత్తులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటం ద్వారా వారి నైపుణ్యాలు మెరుగుపడి వారు ఉత్పత్తి శక్తులుగా ఎదుగుతారన్నారు. అందుకు వారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. నేత, గీత కార్మికులకు ఇస్తున్నట్లుగా 50 సంవత్సరాలు దాటిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ స్కీమ్ వర్తింప చేయాలని కోరుతున్న విశ్వకర్మల విన్నపాన్ని జూలూరు గౌరీశంకర్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. విశ్వకర్మ చేతివృత్తిదారులకు 250 యూనిట్లు ఉచిత కరెంట్ ఇవ్వాలని, విశ్వకర్మలు ఏ కారణం చేతనైనా మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు అందించాలని విశ్వకర్మలు కోరుతున్న విన్నపాలను కేటీఆర్ కు వివరరించారు. వీటిపై కేటీఆర్ సానుకూలంగా స్పందిస్తూ, విశ్వకర్మ సమాజానికి దేశంలో ఎక్కడాలేని విధంగా రాజధానిలో 5 ఎకరాల స్థలమిచ్చి ఆత్మగౌరవ భవన నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వమే చేపట్టిందన్నారు. 42 బీసీ కులాలకు ఆత్మగౌరవ భవన స్థలాలనిచ్చి ప్రభుత్వమే వాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టిన చరిత్ర దేశంలో ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో ఈ ఆత్మగౌరవ భవనాలు చేతివృత్తుల జ్ఞాన కేంద్రాలుగా సాంకేతిక జ్ఞానంతో పొద్దుపొడిచే అభివృద్ధి కేంద్రాలుగా వెలుగొందుతాయన్నారు. విశ్వబ్రాహ్మణ సమాజాన్నీ, మొత్తం బహుజనవర్గాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కడుపులో పెట్టి దాచుకుంటుందన్నారు.




# బీజేపీ, బీఆర్ఎస్ లగ్గం పిలుపు

తెలంగాణ వీణ, పోలిటిక్స్ : అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ఆకర్షించేందుకు వినూత్న ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ – బీజేపీ లగ్గం పేరుతో ఒక శుభలేఖను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఈ కార్డును ఓటర్ల మధ్యకు కాంగ్రెస్ తీసుకెళ్తుంది. తెలంగాణ యాసలోనే కార్డులోని అన్ని అంశాలను లిఖించారు. ఈ కార్డులో నాకు నువ్వు బీఆర్ఎస్, నీకు నేను బీజేపీ అంటూ లోపాయికారి ఒప్పందం మాది అంటూ రాసుకొచ్చారు. 2023 ఎన్నికల్లో లగ్గం ముహూర్తంగా నిర్ణయించారు. నక్షత్రం పేరుగా ఎమ్మెల్సీ కవితపై నక్షత్రంలో ముహూర్తంగా వివరించారు. ఆమరవీరుల ఆత్మ ఘోష తో ఈ లగ్గం జరుగుతున్నట్లుగా కార్డులో పేర్కొన్నారు. బీజేపీ – బీఆర్ఎస్ లగ్గం పిలుపు కార్డు విడుదల సందర్భంగా గాంధీభవన్ లో కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు నాసర్ హుస్సేన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలకులు ఇచ్చిన అనేక హామీలు నెరవేరలేదన్నారు. అవినీతిలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు భాగస్వామ్యం ఉందని, మెగా కంపెనీలు ఈ రెండు పార్టీల నేతలకు వాటాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు , నోట్ల రద్దు, త్రిపుల్ తలాక్ సహా అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు పలికిందని దుయ్యబట్టారు. రాహుల్ భారత్ జోడో యాత్ర తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందన్నారు. ప్రాంతీయ పార్టీల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా అడ్డుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. మైనారిటీలు, బీసీలు కాంగ్రెస్ వైపు ఉన్నారని గ్రహించిన మంత్రి కేటీఆర్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీలు కొత్త ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మైనారిటీ డిక్లరేషన్ పై ప్రజలను అయోమయానికి గురిచేసేందుకు మంత్రి కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు బీజేపీకి బీ టీంలని ఆయన ఆరోపించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు మోదీ గద్దె దించేందుకు పునాది

**టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**



తెలంగాణ వీణ, పొలిటిక్స్ : తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఢిల్లీలో మోదీని గద్దె దించేందుకు పునాది అని అన్నారు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. తెలంగాణలో జరిగే ఎన్నికలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికే కాదన్నారు. తెలంగాణలో గెలవడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. నిన్న కర్ణాటక, నేడు తెలంగాణ, రేపు ఢిల్లీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రిస్టియన్ కమ్యూనిటీ డిక్లరేషన్ ఫర్ పొలిటికల్ పార్టీస్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. బిడ్డలు కష్టంలో ఉంటే జీసెస్ త్యాగం చేసినట్లు.. తెలంగాణ ప్రజలు కష్టంలో ఉన్నప్పుడు సోనియా గాంధీ త్యాగం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చరిత్రను మనం ప్రస్తావించాల్సి వస్తే క్రీస్తు శకం.. క్రీస్తు పూర్వం అని ప్రస్తావిస్తామని, అలాగే తెలంగాణ సమస్యల్ని ప్రస్తావించాల్సి వస్తే తెలంగాణ వచ్చాక.. తెలంగాణ రాకముందు అని చెబుతామని తెలిపారు. రాష్ట్రంలో పదేళ్లుగా స్వేచ్ఛ ఉందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మనం ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చూసి భయపడే పరిస్థితి నెలకొందన్నారు. మణిపూర్ లో జరిగిన దాడులను చూసైనా ప్రజలు ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓడిన వారు బానిసలు అన్నట్లుగా మోదీ ఆధిపత్యం చెలాయిస్తున్నారని విమర్శించారు. డిసెంబర్ అంటే మిరాకిల్ నెల అని అన్నారు. 2023 డిసెంబర్ లో ఒక మిరాకిల్ జరగబోతుందని తెలిపారు. ప్రజలకు కావాల్సింది స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి అని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది కాంగ్రెస్ పై జరుగుతున్న పాశవిక దాడికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిడవిల్లాలన్నారు రేవంత్ రెడ్డి.